జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 117 | హైదరాబాద్, ఫిబ్రవరి 17 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# వేడెక్కుతున్న దేశ రాజకీయాలు..

## బీజేపీని ఢీకొట్టేందుకు ముంబైకి సీఎం కేసీఆర్..

అలాయి బలాయి అటెక్కింది. కేంద్ర ప్రభుత్వం వర్సెస్ తెలంగాణ సర్కార్ మధ్య హై వోల్టేజీ లడాయి రఫ్ఫాడుతోంది. పవర్ పాలిటిక్స్ కాక రేపుతున్నాయి.. సవాల్ పే సవాల్.. తగ్గేదే లే అనేరేంజ్‌లో బీప్‌లెస్ డైలాగ్ వార్. ఢిల్లీ కోటలు బద్దలు కొడతామన్న సీఎం కేసీఆర్.. ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇన్నాళ్లు ఓ లెక్క..ఇప్పుడు ఔర్ ఏక్ దక్కా.. టాప్‌గేర్‌లో డైరెక్ట్‌గా ఢిల్లీతోనే కారు ఢీ కొట్టేందుకు రెడీ అవుతున్నారు. సర్జికల్ స్ట్రయిక్స్‌ను టచ్ చేస్తూ సెంట్రల్ టార్గెట్‌గా స్టేట్స్ స్ట్రయిక్‌తో దెబ్బ కొట్టేందుకు మంచి అవకాశం వచ్చింది. ఇందు కోసం ఈనెల 20న ముంబై వెళ్లనున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రేతో.. సీఎం కేసీఆర్ భేటీ అవుతారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో కూడా ఫోన్‌లో చర్చలు జరిపారు. మహారాష్ట్రలోని తమ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ పావులు కదుపుతోందంటూ శివసేన ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్-థాక్రే భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా సీఎం కేసీఆర్ కేంద్రంపై గురి పెడుతున్నారు. తగ్గేదేలే..! అంటూ పావులు కదుపుతున్నారు సీఎం కేసీఆర్. సెంటర్‌ను సెంటర్‌లో ఢీ కొట్టేందుకు దేశ రాజధాని ముంబై నుంచి మొదలు పెడుతున్నారు. మరో వైపు మార్చి 10 తర్వాత ఏ క్షణమైనా బీజేపీయేతర ప్రాంతాల సీఎంల భేటీ ఉంటుందని మహారాష్ట్ర మంత్రి నవాబ్ మాలిక్ ధృవీకరించారు. మమతా బెనర్జీ, స్టాలిన్, కేసీఆర్‌ల సారథ్యంలో ఈ చర్చలు జరుగుతాయని అంటున్నారు. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్‌ను కలుస్తానని ఇప్పటికే తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే బెంగాల్ సీఎం మమతాబెనర్జీతో భేటీపై తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా ప్రకటించారు. పదో తేదీలోపు కలిసొచ్చే మిగతా రాష్ట్రాల సీఎంలు, ప్రాంతీయ పార్టీల అధ్యక్షులతో ఈ ముగ్గురు పరస్పర మంతనాలు జరిపే ఛాన్స్ ఉంది. దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్న తీరుపై అన్ని పార్టీల అధినేతలు, బీజేపీయేతర ముఖ్యమంత్రులు చర్చలు జరిపే అవకాశం ఉంది. రాష్ట్రాల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష టార్గెట్‌గా ఈ సమావేశంలో మంత్రాంగంగా మారనుంది. ఫోన్లు, లేఖల ద్వారా ఇప్పటికే ప్రాథమిక స్థాయి చర్చలు మొదలైనట్లుగా తెలుస్తోంది. ఇదిలావుంటే.. టీఆర్ఎస్- బీజేపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. సవాళ్లు-ప్రతి సవాళ్లు, ఆరోపణలు-ప్రత్యారోపణలు కాస్త వ్యక్తిగత దూషణలకు దారి తీస్తోంది. కేంద్రం అండ్ ప్రధాని మోదీ టార్గెట్‌గా సీఎం కేసీఆర్ పదునైన మాటలను వదులుతున్నారు. కొత్త కూటమినే లక్ష్యం.. కొట్లాటే మార్గమా..? కొట్లాటే లక్ష్యం.. కొత్త కూటమి మార్గమా..? ఎవరి లెక్కేంటో కానీ గులాబీ బాసూ.. రోజురోజుకు డైలాగ్ వార్‌లో డోసు పెంచుతున్నారు. తేల్చుకునుడే.. అనే రేంజ్‌లో అటూ ఇటూ పంచ్‌లు పేల్చుతున్నారు. బడ్జెట్ కేంద్రంగా సవాళ్ల రచ్చ పే చర్చ తెరపైకి వచ్చింది. బ్యాక్ ఎండ్‌లో ఎవరి బలం ఎంత..? సెంట్రల్ వర్సెస్ స్టేట్స్.. మధ్య పంచాయతీతో జాతీయ స్థాయిలో కుదపులు ఖాయమా? మరికొద్ది రోజుల్లో తేలనుంది.

## పార్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కోలా జనార్దన్,రాష్ట్ర సభ్యుడిగా మహేందర్ ప్రమాణ స్వీకారం..



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధి కారం లక్ష్యంగా పలు కార్యక్రమా లతో బహుజనుల ఐక్యతకు కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తన తెలంగాణ రాష్ట్ర విభాగానికి అధ్యక్షుడిగా కోలా జనార్దన్ ను ఎన్నుకోగా ఆయన చేత బుధవారం హిమాయత్ నగర్ లోని బిసి భవన్ లో తెలంగాణ పార్స్ కన్వీనర్ ఆరేపల్లి రాజేందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పార్స్ నేషనల్ ప్రెసిడెంట్ జెబిరాజు, నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్యారావులతో పాటు అంబేద్కర్ ఛానల్ డైరెక్టర్లు పలువురు పాల్గొన్నారు. **(మిగతా 2లో..)**

## గురు రవిదాస్ జయంతి వేడుకలు..

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధాని మోదీ..



ఢిల్లీ: సిక్కు మతస్తుల ఆరాధ్య గురువు గురు రవిదాస్ జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. రవిదాస్ జయంతి సందర్భంగా ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో గల శ్రీ గురు రవిదాస్ విశ్రామ్ ధామ్ మందిర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఆలయంలో భక్తులతో కలిసి 'షాబాద్ కీర్తన'లో పాల్గొన్నారు. చిడతలు వాయిస్తూ భజనలో పాల్గొన్నారు. సంత్ రవిదాస్ 15 - 16వ శతాబ్దంలో భక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన బోధించిన శ్లోకాలు గురు గ్రంథ్ సాహిబ్‌లో చేర్చారు. హిందూ క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలో వచ్చే పౌర్ణమి రోజు.. అంటే మాఘ పూర్ణిమ నాడు రవిదాస్ జయంతిని జరుపుకుంటారు.

## తెలంగాణ కుంభమేళా మేడారం జాతర ప్రారంభం..



మేడారం: తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు సమయం ఆసన్నమైంది. మాఘశుద్ధ పౌర్ణమి ఘడియల్లో ఈ రోజు తెలంగాణ ఆదివాసీ జాతర ప్రారంభమవు తోంది. నేటి నుంచి 19వ తేదీ వరకు జాతర కొనసాగుతుంది. సమ్మక్క, సారలమ్మలను గద్దెలపైకి తీసుకొచ్చే సమయంలో బందోబస్తు ఏర్పాటుపై పోలీసు అధికారులు మాక్‌డ్రిల్ చేశారు. మేడారం మహా జాతరలో మంగళవారం తొలి ఘట్టం జరిగింది. పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి మేడారం తీసుకువచ్చే తంతు పూర్తయింది. ఇవాళ సారలమ్మ, గోవిందరాజులు గద్దెలకు చేరుకుంటారు. మొదటి రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను పూజారులు తీసుకొని, జంపన్న వాగును దాటి వచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. ఇక ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులును తీసుకొస్తారు. దీంతో తొలి రోజు ఘట్టం పూర్తి అవుతుంది.నేడు సమ్మక్క గద్దె మీదకు చేరుతుంది.సమ్మక్కను చిలకల గుట్ట మీద నుంచి తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. ఇదే అత్యంత కీలకమైన ఘట్టం. కుంకుమ భరిణె రూపంలో సమ్మక్క ఆగమనం అందరూ పులకించే అద్భుత ఘట్టం. చిలుకలగుట్టపై ఉన్న సమ్మక్క తల్లిని పూజారులు తీసుకొచ్చే వేడుకలో లక్షల మంది భక్తులు పాల్గొని, ఆ తల్లికి జయ జయధ్వానాలు పలుకుతూ హారతులు ఇస్తారు. **(మిగతా 2లో..)**



జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# పార్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కోలా జనార్దన్, రాష్ట్ర సభ్యుడిగా మహేందర్ ప్రమాణ స్వీకారం..

## భవిష్యత్ కార్యాచరణ పై బిసి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం...

### పాల్గొన్న జెబిరాజు,కటికల శివ భాగ్యారావు









(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ నాలుగు నెలలు కూలంకషంగా చర్చించిన తరువాతే కోలా జనార్దన్ నియామకం జరిగిందన్నారు. మూగబోయే ముందే సాధించాలి అన్న ఆశయం తో బహుజనులు యాచించే స్థితిలో కాకుండా శాసించే స్థితిలో కి ఎదగాలన్నారు. భవిష్యత్తు లో త్వరలోనే బిసిని ముఖ్యమంత్రి గా చూస్తామన్నారు. ఆదిశగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కృషి చేస్తుందన్నారు. మొన్న రెండు తెలుగు రాష్ట్రాల లో జరిగిన మాక్ అసెంబ్లీలో పెట్టిన బిల్లులే పార్స్ ఎజెండా అని అన్నారు. ఆధార్ కార్డు ఉన్న ప్రతీ ఒక్క బహుజనుడికి 2 లక్షల రూపాయల లోన్ ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆరు సూత్రాలతో పార్స్ ముందుకెళుతుందన్నారు.బిసి సీఎం కావాలన్నది అందులో ముఖ్యమైనదని తెలిపారు. సమతాకులం అనే సూత్రం గొప్పదన్నారు. రిజర్వేషన్ల కంటే రిప్రజెంటేషన్లు ముఖ్యమని, మేమెంతో మాకంత మీరెంతో మీకంత ఉండాలన్నారు. ఇదే పార్స్ ఆలోచన, ఆశయం అన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ కి పలు సూచనలు చేశారు అనుబంధ సంఘాల ను త్వరలోనే గుర్తించాలన్నారు,2 కోట్ల మంది బహుజనులు సభ్యులు గా మారితే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుంది అన్నారు.

**జెబిరాజు మాట్లాడుతూ**

ఒక సంస్థ విజయం సాధించాలంటే నాయకుడు నిజాయితీగా, పారదర్శకంగా ఉండాలన్నారు. అలాంటి కాన్షీరామ్ నాయకత్వం లోనే బీఎస్పీ అధికారం లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సంస్థ నిర్మాణాన్ని బలంగా ఉండేలా చూడాలన్నారు, బహుజన మీడియా ను ఎలా బలోపేతం చేయాలో మేధావులు చర్చించాల న్నారు. సిద్ధాంత బలం ఉంటేనే రాజకీయంగా స్థిరత్వం సాధించవచ్చన్నారు. ఇరువురు నేతలు నూతన అధ్యక్షుడు కోలా జనార్దన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ**

బహుజన రాజ్యాధికారం కొరకు మేధావుల మధ్య చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఉద్యమాలు బహుజనులు చేయడం అధికారం వేరేవారు అనుభవించడం పరిపాటిగా మారిందన్నారు. భవిష్యత్తు లో ఉద్యమాలు ఉండేవేవో అన్న అనుమానం తలెత్తుతుందన్నారు. ఇంకా పార్స్ సిద్ధాంతాలతో త్వరలోనే రాజకీయ వేదిక రానుందని ప్రొఫెసర్ శ్యామ్ సుందర్,ఎన్ ఆర్ ఐ లను కలుపుకు పోవాలని వెంకట రాజయ్య, సంచార జాతుల సమస్యలపై పోరాడాలని **నిమ్మల వీరన్న**, బహుజనులలో ఐక్యత కొరకు పోరాడాలని **రామగిరి ప్రకాష్**, మనిషిని మనిషిగా చూసినప్పుడే బహుజనులకు న్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని చిన్ననాటి నుంచి అందరికీ తెలియజేయాలని, మహిళలకు సమానత్వం కల్పించాలని **అనూష**, వైరుధ్యాలను చూపించి మన ఐక్యతను చెడగొట్టే ప్రయత్నాలకు చెక్ పెట్టాలని **వల్లె రవి**, బహుజనులను ఐక్యం చేసి బిసి ని సీఎం చేయాలని **శ్రీనివాస్ యాదవ్**,త్యాగం లేకుండా ఏదీ సాధ్యం కాదని బహుజనులు త్యాగాలకు సిద్ధం కావాలని **ఎన్. వెంకటేశ్వర్లు**, మూస పద్ధతిలో కాకుండా ఆత్మవిమర్శ చేసుకుని బహుజన రాజ్యాధికారం కొరకు కృషి చేయాలని నూతన అధ్యక్షుడు **కోలా జనార్దన్** కు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు పాల్గొని కోలా జనార్దన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్మిక సంఘాల తో చర్చలు సఫలం

- సింగరేణి కార్మికుల వేజ్ బోర్డు ఐదు సంవత్సరాల కాలపరిమితికి కోలిండియా అంగీకారం
- తదుపరి చర్చలు ఏప్రిల్ కు వాయిదా వేసిన జెబిసిఐ
- వేజ్ బోర్డు కాలపరిమితి పై జాతీయ కార్మిక సంఘాల ఘన విజయం
- ఏఐటీయుసీ నాయకుడు సీతారామయ్య





బెల్లంపల్లి ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: న్యూఢిల్లీలో కోల్ ఇండియా యాజమాన్యంతో జాతీయ కార్మిక సంఘాలు పదకొండవ వేజ్ బోర్డు పరిష్కారం కోసం బుధవారం చెపట్టిన చర్చలు సఫలం అయ్యాయి. ఐతే యాజమాన్యం 10 సంవత్సరాల కాలపరిమితితో వేజి బోర్డు చర్చలు జరపాలని కోరింది. ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో పది సంవత్సరాలు మాత్రమే వేజ్ బోర్డు కాలపరిమితి ఉందని, నవరత్న కంపెనీ లలో కూడా 10 సంవత్సరాల ఉన్నందున డి పి ఈ (డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్) గైడ్లెన్స్ ప్రకారం చర్చలు జరపాలని కోల్ ఇండియా యాజమాన్యం పట్టుబట్టింది. దీంతో చర్చలకు హాజరైన ఐదు జాతీయ కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. సింగరేణి తో పాటు బొగ్గుగని కార్మికుల అందరికీ ఐదు సంవత్సరాలు మాత్రమే వేజ్ బోర్డు కాలపరిమితి గా ఉండాలని తేల్చి చెప్పారు. ఐతేనే చర్చలు ముందుకెలుతాయని పేర్కొన్నారు. ఇదీలా ఉండగా కార్మిక సంఘాలు చెప్పిన డిమాండ్లు యధాతధంగా అంగీకరిస్తే యాజమాన్యం పై పడే ఆర్థిక భారాన్ని లెక్కలు వేసి కోల్ ఇండియా యాజమాన్యం చూపించింది. వేజ్ బోర్డు కాలపరిమితి నవరత్న కంపెనీ లలో ఉన్న.విదంగా 10 సంవత్సరాలు కొనసాగించాలని కోరారు. అయినప్పటికీ కార్మిక సంఘాలు ఐదు సంవత్సరాల వేజ్ బోర్డు కి అనుమతి ఇస్తే మాత్రమే చర్చలు జరుపుతామని పట్టుబట్టడంతో ఎట్టకేలకు కోల్ ఇండియా యాజమాన్యం ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేజ్ బోర్డు పై చర్చలు జరపడానికి అంగీకరించింది. తదుపరి చర్చలు ఏప్రిల్ 2022 కు వాయిదా వేశారు.

**జాతీయ కార్మిక సంఘాల ఘన విజయం**

కోల్ ఇండియా యాజమాన్యం ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేజ్ బోర్డు పై చర్చలు జరపడానికి అంగీకరించడం జాతీయ కార్మిక సంఘాల విజయం అనిఏఐటీయుసీ నాయకుడు సీతారామయ్య అన్నారు. న్యూఢిల్లీలో కోల్ ఇండియా యాజమాన్యంతో జాతీయ కార్మిక సంఘాలు పదకొండవ వేజ్ బోర్డు పరిష్కారం కోసం చెపట్టిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ సింగరేణి సంస్థ నుండి కార్మికుల పక్షాన జేబిసిసిఐ కి ఫుల్ టైం సభ్యుడిగా పాల్గొని కార్మికుల ఆకాంక్షల్ని ప్రకటించిన ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య కు, ఇతర కోల్ ఇండియా ఏఐటీయూసీ నాయకత్వానికి సింగరేణి కార్మికుల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

### ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్




మంచిర్యాల బ్యూరో, పిబ్రవరి 16, ప్రజాపాలన: అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. బుధవారం జిల్లాలోని ససర్పూర్ గల సింగరేణి అతిథి గృహంలో మన ఊరు – మన బడి, మన బస్తీ – మన బడి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదనా నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రతిభాసింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మన ఊరు – మన బడి మంచి పథకమని, అధికారులు, ప్రజాప్రతిని ధులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్కు ధీటుగా ఉండే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 44 ఉన్నత పాఠశాలలు, 125 ప్రాథమిక పాఠశాలలు, 27 ప్రాథమికోన్నత పాఠశాలలు, పట్టణ ప్రాంతాలలో 15 ఉన్నత పాఠశాలలు, 33 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు మొత్తముగా 248 పాఠశాలల్లో పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ పనులకు గాను ప్రత్యేకంగా ప్రతిపాదనలు, ఎస్.ఎస్.ఐ. నియమ, నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, దాతల కోసం, పాఠశాల స్థాయిలో పాఠశాల నిర్వహణ కమిటీ, దాతల కోసం వేర్వేరుగా ఖాతాలు తెరువాలని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేకమైన యాప్ తయారు చేయడం జరుగుతుందని, ఈ యాప్ ద్వారా పనులు, ప్రతిపాదనలు ఇతరత్రా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.టి.సి.లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కుంభమేళా మేడారం జాతర ప్రారంభం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమయంలో పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి మరీ ఘన స్వాగతం పలుకుతారు. 18న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న అంతా గద్దెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ఫిబ్రవరి 19న దేవతల వన ప్రవేశం ఉంటుంది. అత్యంత ఘనంగా జరిగే ఈ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని విధాలా చర్యలు చేపట్టింది.వనదేవతలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, ఒడిశా నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. దీంతో మేడారం పరిసరాలు కిక్కిరిసిపోతున్నాయి. వాహనాలతో పార్కింగ్ స్థలాలు నిండిపోతున్నాయి. వీఐపీ, వీవీఐపీల పార్కింగ్ ఏరియాలు కూడా రద్దీగా మారాయి. మేడారం జనసంద్రంగా మారింది. సమ్మక్క, సారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. భక్తుల రద్దీతో మేడారం కిటకిటలాడుతోంది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ట్రాఫిక్ జామ్స్ లేకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచిస్తున్నారు.వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోవడంతో మేడారం రూట్‌ను వన్‌వేగా మార్చారు పోలీసులు. తాడ్వాయి నుంచి మేడారం మార్గంలో ఆర్టీసీ బస్సులు, వీవీఐపీ వెహికల్స్‌కి మాత్రమే అనుమతిస్తున్నారు. హైదరాబాద్, హన్మకొండ నుంచి వాహనాలను పస్రా మీదుగా తరలిస్తున్నారు. మహారాష్ట్ర, కాళేశ్వరం, కరీంనగర్ నుంచి వాహనాలను కాల్వపల్లి మీదుగా మేడారం వచ్చేలా ఏర్పాట్లు చేశారు పోలీసులు.

# రక్తదాన శిబిరం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంలో స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మున్సిపల్ చైర్మెన్ స్వప్న ఫార్మల్ చైర్మన్ దీప నర్సింలు వైస్ చైర్మన్ దీప నర్సింలు తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అప్పు నయుం ఇతరులు పాల్గొన్నారు రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రసంగించారు కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజా కారణంగా ఉన్నాయని కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించడం గర్వకారణమని అన్నారు మూడు రోజుల పాటు కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అని చెప్పారు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రజాపాలన: రాష్ట్రంలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నమ్మక్క-సారలమ్మ జాతర కోసం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నదీ తీరాన భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి తెలిపారు. బుధవారం జాతర ఏర్పాట్లను ట్రైనీ కలెక్టర్ ప్రతిభాసింగ్, ఏ.సి.పి. రష్మి పెరుమాళ్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం రోజున సారలమ్మ గద్దెపై కొలువుదీ రిందని, భక్త జనుల మధ్య పూజారులు అమ్మవారిని గద్దె పైకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ జాతరకు జిల్లా నలుమూలల నుండే కాకుండా ప్రక్క రాష్ట్రాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, ఈ మేరకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, శాంతియుత వాతావరణంలో మొక్కలు చెల్లించుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రజాపాలన :ఈ విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభించే దిశగా వైద్య కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ఉన్న బ్లాక్లు, తరగతులు, ల్యాబ్, హాల్ల నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. మార్చి మాసాంతంలోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము, గుత్తేదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి -ప్రజా పాలన / న్యూస్ :తెరాన పార్టీ వర్కిగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సంబరాలలో భాగంగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన మహా రక్త దాన శిబిరాన్ని కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , పూజిత జగదీశ్వర్ గౌడ్ , మంజుల రఘునాథ్ రెడ్డి రోజా దేవి రంగరావు , కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి రక్తదానం చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతు. సీఎం కేసీఆర్ జన్మదినం ను పురస్కరించుకుని మహా రక్త దానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని ,స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి నా తో పాటు 300 మంది రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని ,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారు అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛంద గా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ప్రభుత్వ విప్ గాంధీ గారు పేర్కొన్నారు. అదేవిధంగా 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాకారం చేసి, సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని .సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఈసారి మూడు రోజులపాటు ఒక సంబరంగా జరుపుకుందామని, ఎవరికి తోచిన మేరకు వారు తమ సేవా దృక్పథాన్ని చాటుకునేల ఈ సంబరాలు ఉండాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత , బంగారు తెలంగాణరథసారథి,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అపరభగీరథుడు , జనహృదయ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు , ప్రజప్రతినిధులు ,తెరాస నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు మరియు నా తరుపున హృదయపూర్వక ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని , ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని , సుఖ సంతోషాలతో , నిండు నూరేళ్ల జీవించాలని మనసారా ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని ,ప్రాణాలకు తెగించి, కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించిన గొప్ప యోధుడు అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత మన కేసీఆర్ దని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలను ప్రజలకు చివరి వరకు అందేలా వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, రాష్ట్ర ప్రగతిని మున్ముందుకు తీసుకోపోవాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా , రెండు సార్లు ముఖ్య మంత్రి పదవి చేపట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలలో చిరునవ్వులు , వెలుగును నింపిన మహానుభావుడు అని దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అలరిస్తూ జనరంజకమైన పాలనా తో తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తూ తెలంగాణ ను బంగారు తెలంగాణ దిశలో అడుగులు వేయిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ,అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రివర్యులు కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్తున్నాని ,ని, ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్నామని ,నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నాని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ డెంట్ డాక్టర్ వరద చారి, మాజీ కార్పొరేటర్లు రవీందర్ ముదిరాజు, రంగరావు, డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, రాజు యాదవ్, కృష్ణ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, గౌతమ్ గౌడ్, సమ్మారెడ్డి, తెరాస నాయకులు ,కార్యకర్తలు,మహిళ నాయకులు,శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన సీఎం కేసీఆర్



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : కల్లబొల్లి మాటలతో నిరుద్యోగులను నిండా ముంచిన మోసపూరిత వ్యక్తి సీఎం కేసీఆర్ అని నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణపురం ప్రసాద్ విమర్శించారు. బుధవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ యువజన కార్యకర్తలు టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నిరుద్యోగ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన లక్ష్యం నెరవేరలేదని దెప్పి పొడిచారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించించిందే నీళ్లు నిధులు నియామకాల కొరకు అని గుర్తు చేశారు. ఇంటికొక ఉద్యోగం కల్పిస్తానని ఆశ చూపి నట్టేట ముంచాడని పేర్కొన్నారు. ఎందరో నిరుద్యోగ విద్యార్థులు కొత్తగా సాధించుకున్న రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని లక్షలు ఖర్చు పట్టి ప్రత్యేక కోచింగ్ తీసుకున్నారని వివరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ లు రాక అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పనిచేసిన తల్లిదండ్రులకు నిరుద్యోగులు భారంగా మారారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుపల్లి పెంటా రెడ్డి, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోలీస్ మధుసూధన్ రెడ్డి, మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ ఇక్బాల్, యాదయ్య, సర్పంచ్ అజయ్ ,ఉప సర్పంచ్ సంగారెడ్డి, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, సురేష్ గౌడ్ ,సంగ మేష్, శ్రీనివాస్, పాండు రంగారెడ్డి, మున్వర్, సుధాకర్ గౌడ్ , రమేష్ ప్రసాద్, విక్రమ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా 2022-23 సంవత్సరం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేందుకు నర్సరీలలో అన్ని రకాల మొక్కలు సిద్ధం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నిఖిల హెచ్చరించారు. బుధవారం నవాబుపేట మండలం, చించల్ పేట గ్రామ హరితహారం నర్సరీని, వైకుంఠ దామాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలో హరితహారంకు అవసరమైన మొక్కల కొసం ప్లాస్టిక్ బ్యాగులలో ఇప్పటి వరకు విత్తనాలు విత్తక పోవడంపై సంబంధిత గ్రామ కార్యదర్శి పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలో మొక్కలు పెంచకపోవడం నిర్లక్ష్యం వహించినందుకు గ్రామ కార్యదర్శి అనంతరాజ్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతే గాక నర్సరీ నిర్వహణ, వైకుంఠ దామం నిర్మాణపు పనులలో అలసత్వం వహించిన గ్రామ సర్పంచ్ పై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వారం రోజులలో అసంపూర్తి పనులను పూర్తి చేయాలని సూచించారు. హరితహారం లక్ష్యానికి అనుగుణంగా గ్రామంలో మొక్కలు నాటేందుకు నర్సరీలో త్వరగా పెరిగే మొక్కలైన మునగ, గుల్మోహర్, టెకోమా మొక్కలు పెంచి సిద్ధం చేయాలని ఎంపీడీఓ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కృష్ణన్, ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎంపీపీ భవాని, జడ్పీటీసీ జయమ్మ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాటూర్ హైస్కూల్ లో వాట్ నెక్స్ట్ ఫ్లెక్సీ ఆవిష్కరణ




మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల తదుపరి కోర్సు లకు సంబందించిన వివరాలు తెలియజేసే ఫ్లెక్సీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదీవి సాయికృష్ణమాచార్యులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు పదవతరగతి పూర్తి ఐపోయాక ఇంటర్ లేదా పాలిటెక్నిక్ కోర్సు లు మాత్రమే ఉంటాయి అనుకుంటారు. కానీ వాటితోపాటు తక్కువ వ్యవధిలో చదువు పూర్తి చేసుకొని, జీవితంలో స్థిర పడగలిగే వివిధ రకాల కోర్సు లు అందుబాటులో ఉన్నాయని తెలుపుతూ, వాటిలో మీకు నచ్చిన కోర్సులు చదువుతూ చక్కని జాబ్స్ సాధించటానికి ఈ ఫ్లెక్సీ మీకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం వాట్ నెక్స్ట్ కరపత్రాలు విద్యార్థులందరికి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు,బానోత్ బావ్ సింగ్, వేము రాములు, పి లక్ష్మి , గుంటుపల్లి రమాదేవి, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ అందరికీ గురువు: బీజేపీ యువ నాయకులు బీపీ నాయక్



బోనకల్, ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి : స్థానిక మండల కేంద్రంలోని గిరిజన కాలనీలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 283వ జయంతి వేడుకలను ఘనంగా సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించారు. అనంతరం యువకులకు, బాలురకు బ్యాట్మెంటన్ క్రీడలు, మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. సేవాలాల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జీవన విధానం ఇప్పటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని ఆయన బాటలో యువత పయనించాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేఘ శ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు గంగాధర్ గుప్తా మాట్లాడుతూ ఇలాంటి పండగలు ప్రజల మధ్య ఐక్యతను సూచిస్తాయని, భవిష్యత్ అంతా యువతరానిదేనని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు.విశిష్ట అతిథులుగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు, బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షులు కాలాసాని పరశురాం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, సేవాలాల్ జీవిత ఇతివృత్తం గురించి వివరించారు.ఈ వేడుకలు బీజేపీ యువనేత బిపి నాయక్ సారథ్యంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ వేడుకను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయక్, గుగులోత్ కిషోర్, సైదులు, గోపి, సుమన్, తరుణ్, భరత్, అస్లాం, దుర్గారావు, బానోతు మురళి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



జన్నారం రూరల్, పిబ్రవరి 16, ప్రజాపాలన: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అద్వార్యంలో ఏర్పాటు చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఈ నెల 20న ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి విరసనొల్ల శ్రీనివాస్ గౌడ్ ను ఆహ్వానించాలని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కు సంబంధించిన రాష్ట్ర మంత్రుల ను, నాయకుల ను ఆహ్వానం పలకడానికి జిల్లా కమిటీ బాధ్యత తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. మండలం లోని గౌడ కులస్తులు అదిక సంఖ్యలో హాజరై కార్యక్రమ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర సలహా దారులు గాజుల లింగగౌడ్, జిల్లా నాయకులు ఒళ్ళాల నర్సాగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, పొడేటి శ్రీనివాస్ గౌడ్, ఎనుగంటి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన గ్రామీణ అభివృద్ధి అధికారి





బోనకల్, ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల, చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ నర్సరీలను, పల్లె ప్రకృతి వనాన్ని అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి ఆర్ డి ఎ ఖమ్మం వారు సందర్శించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ నర్సరీలకు ఫెన్సింగ్ ,క్యాటిల్ ట్రాప్, షేర్ నెట్ ఏర్పాటుచేయాలని సలహాలు ఇచ్చినారు. మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన వీక్లీ రివ్యూ మీటింగ్ నకు హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నుండి 30 మంది కూలీలు హాజరు అయ్యేటట్టు చూడాలని పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసినారు. ఎం. జి. ఎన్. ఆర్, ఈ.జీ.ఎస్ కొత్తగా రూపొందించిన ఎన్. ఐ. సి సాఫ్ట్ వేర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఏ పి ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టి ఏ లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి శ్రీ రక్ష సేవా సమితి చేయూత



రాయికల్ , ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద మూగ ఆదివాని కుటుంబానికి చెందిన యువతి ఆత్రం జ్యోతి వివాహం నిశ్చయమైంది ఈ నిరుపేద యువతి వివాహం విషయాన్ని శ్రీ రక్షా సేవాసమితి సమితి సభ్యులకు వారి మిత్రుడైన చింతకుంట సాయికుమార్ తెలియజేశారు,దానికి శ్రీ రక్షా సమితి సభ్యులు వెంటనే స్పందించి ఆత్రం జ్యోతి వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. శ్రీ రక్షా సేవా సమితి అధ్యక్షుడు కొత్తపెల్లి గంగాధర్ మాట్లాడుతూ నిరుపేద యువతికి ఆర్థిక సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ,అలాగే సేవా సమితి ఆర్గనైజర్ సామల సతీష్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం మానవ సేవే మాధవ సేవగా భావిస్తున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష సేవా సమితి అధ్యక్షుడు కొత్తపల్లి గంగాధర్, ఆర్గనైజర్ సామల సతీష్, ఉపాధ్యక్షుడు కొడిమ్యాల రామకృష్ణ ,కోశాధికారి మోర నరేష్ , కార్యదర్శి కట్టే కోల రఘునందన్, ప్రవీణ్ కుమార్ దాసరి హరిప్రసాద్ , గూడూరు రాము, రమేష్ సిద్ధం శెట్టి శశికుమార్ కుందారపు రమేష్ , భీమనాథి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 17, ఫిబ్రవరి 2022

## 'కొత్త రాజ్యాంగం' ఒక రాజకీయ ఎత్తుగడ

టిఆర్ఎస్ అత్యున్నత నాయకుడిగా కెసిఆర్ అకస్మాత్తుగా రాజ్యాంగాన్ని తీసేసి, కొత్త రాజ్యాంగం రాయాలని అనడమే కాదు, ఈ విషయం మీద దేశవ్యాప్త చర్చ చేయాలని కూడా సూచించారు. తెలంగాణ సమాజం ఇప్పుడు ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకొనేవాళ్లు, కొత్త రాజ్యాంగాన్ని కోరుకొనేవాళ్లుగా విడిపోయింది. స్పష్టంగా చెప్పాలంటే టిఆర్ఎస్, దాని వ్యతిరేకులుగా వైరివర్గాలుగా మారిపోయింది. రాజ్యాంగం సరిగా అమలైందా, విఫలమైందా? అనే చర్చ మొదటినుంచీ ఉంది. రాజ్యాంగంతో అంగీకారంలేని బిజెపి అదే రాజ్యాంగబద్ధంగా మొదటిసారి వాజపేయి నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది. ఆయన జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో రాజ్యాంగ పనితీరు సమీక్ష కమిటీ ఏర్పాటు చేశారు. అప్పుడు దేశవ్యాప్తంగా ప్రజలు నిరసన తెలిపారు. ముఖ్యంగా దళితులు తీవ్రమైన ఆందోళనలు చేపట్టారు. అయితే, రాజ్యాంగ విషయాలను కేవలం దళితులకే పరిమితం చేస్తూ, అది దళితుల కోసమే రాసినట్టు ఇతర వర్గాలను ఒక రకమైన అనుమానంలోకి నెట్టే ప్రచారం అప్పుడూ ఇప్పుడూ జరుగుతుంది. ఇది సరైనది కాదు. ఈ దేశంలోని ప్రతి పౌరుడి జీవితానికి, వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అతిముఖ్యమైన విషయం అది. 'పాశ్చాత్య రాజ్యాంగాలకు నకలుగా ఉంది, ఇందులో మనతత్వం అంటే హిందూతత్వం లేదు' అని ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజే తిరస్కరించింది. బిజెపి 2024లో 'ద్వైవిక రాజ్యాంగం' తేవాలని వ్యూహాత్మకంగా పని చేస్తుంది. యుపి ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించేవని అమిత్‌షా అన్న మాటల్లోని నిగూఢార్థం అదే. రాజ్యాంగం పట్ల తమకున్న విపరీత భావాలను హిందూత్వవాదులెప్పుడూ దాచిపెట్టుకోలేదు. 'భగవద్గీత' భారత రాజ్యాంగం కన్నా గొప్పదని ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఖట్టర్ మీడియా ముఖంగా ప్రకటించాడు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక దేశాలలో పర్యటిస్తూ, ఆయా దేశాధినేతలకు భారత రాజ్యాంగాన్ని నరేంద్ర మోదీ బహుకరించాడు. భారత దేశాన్ని హిందూదేశమనీ, అది భగవద్గీత ఆధారంగా నడుస్తున్నదనే సంజ్ఞార్థాన్ని ప్రపంచానికి మోదీ ఇచ్చాడు. రాజ్యాంగంపట్ల వ్యతిరేక భావాలు ఒక్క బిజెపికి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌కీ మాత్రమే లేవు. దేశంలోని చాలా సంస్థలకు, చాలా పార్టీలకు రాజ్యాంగం పట్ల ఆమోదం లేదు. వివిధ మత ప్రచారకుల నోటివెంట కూడా రాజ్యాంగాన్ని మార్చాలనే వ్యాఖ్యలు విన్నాము. 'భారత రాజ్యాంగం మనుషుల మధ్య జరిగిన ఒక ఒప్పందం. దాన్ని నేను అంగీకరించను. ద్వైవిక రాజ్యాంగాన్ని మాత్రమే నేను అంగీకరిస్తాను' అని ప్రముఖ హిందూ ఆధ్యాత్మిక ప్రచారకుడు సద్గురు జగ్గీవాసుదేవ్ బహిరంగంగానే ప్రకటించాడు. భారత రాజ్యాంగం కన్నా బైబిల్ గొప్పదనీ, బైబిల్‌ను మాత్రమే క్రైస్తవులు పాటించాలని ఉద్బోధ చేసిన సువార్తీకులను కూడా చూశాము. భారత రాజ్యాంగాన్ని 'బూర్జువా రాజ్యాంగం'గా నిర్వచించిన కమ్యూనిస్టు పార్టీలు, విప్లవం తీసుకొచ్చి 'విప్లవ రాజ్యాంగం' తేవాలనే లక్ష్యంతో పని చేస్తున్నాయి. ఒక్క బహుజన సమాజ్ పార్టీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా విశ్వసించి, దాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి పార్టీ స్థాపించానని మాన్య కాన్షీరాం చెప్పారు. తెలంగాణ ఉద్యమ కాలంలో గానీ, అంతకుముందు గానీ రాజ్యాంగం మార్చాలని కెసిఆర్ మాట్లాడిన దాఖలాలు లేవు. పైగా రాజ్యాంగబద్ధంగా తెలంగాణ ఏర్పాటు కావాలని జరిగిన పోరాటానికి ఆయన నేతృత్వం వహించారు. అంతమాత్రాన ఆయనలో రాజ్యాంగ వ్యతిరేకత లేదని అనుకోలేము. ఆయన పుట్టిపెరిగిన కుల వ్యవస్థ, అది ఇచ్చిన ఆధిపత్యం తాలూకు నేపథ్యం అందుకు కారణమై ఉండొచ్చు. స్వతంత్ర పోరాటకాలం నుంచీ తెలంగాణలోని భూస్వామ్య కులాలు చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పాలనను కోరుకోలేదు. బ్రిటీష ఇండియాలో మొదటి భారత చట్టం, రెండో భారత చట్టం ప్రకారం పాలన సాగింది. కానీ హైదరాబాదు సంస్థానంలో మాత్రం నిజాం రాజు ఆదేశాలు, ఫత్వాల మేరకు పాలన సాగింది. రాచరికంలో మౌఖిక శాసనాలు ఉంటాయి గానీ రాజ్యాంగం ఉండదు. నిజాం రాజు పరిపాలనలో గ్రామీణ తెలంగాణలోని భూస్వాములు, జమీందార్లు ఎదురులేని ఆధిపత్యాన్ని, ఆపాదించుకున్న అధికారాలను అనుభవించారు. తెలంగాణలోని భూస్వామ్య కుటుంబాలకు ఆర్యసమాజ్, ఆర్ఎస్ఎస్, హిందూమహాసభ వంటి సంస్థలు అండగా నిలబడ్డాయి. విలీనం తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో జనసంఘ్ బలపడటానికీ, ఆ తర్వాత వచ్చిన బిజెపి బలపడడానికి ఈ భూస్వామ్య కులాలు తోడ్పడ్డాయి. కెసిఆర్‌ను కూడా ఈ కోణం నుంచి అర్థం చేసుకోవాలి. కెసిఆర్‌ది రాజకీయ హృదయమే అయినా, ఆయన ఆత్మమాత్రం పచ్చి హిందూత్వ భావజాలంతో నిండిపోయింది. అపరిమిత అధికారాలకు రాజ్యాంగం అడ్డుగా ఉందనే ఆలోచన ఆయనకు మొదటి నుంచీ ఉంది. మొదటిసారి అధికారంలోకి రాగానే ప్రజలకు నిరసన తెలిపే అవకాశాన్ని రద్దు చేసింది అందుకే. కొత్త రాజ్యాంగ ప్రతిపాదనను సమర్థించుకోవడానికి కెసిఆర్ చెప్తున్న సమస్యలను చూద్దాం. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అధికారాలను హరిస్తుంది కాబట్టి, చేయకూడని తప్పులు చేస్తుంది కాబట్టి పాత రాజ్యాంగాన్ని తీసేసి కొత్తది తేవాలని అనడంలో ఔచిత్యంగానీ తర్కంగానీ లేదు. రాష్ట్రాల హక్కులను హరించే కేంద్రం చర్యలను తప్పకుండా వ్యతిరేకించాలి. కానీ రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తిని లాగేసే జిఎస్టీ చట్టం చేసినప్పుడు ఇదే కెసిఆర్ ఎలాంటి చర్చ చేయకుండానే ప్రత్యేక అసెంబ్లీ సమావేశం పెట్టి ఆ చట్టాన్ని ర్యాటిఫై చేశారు. నీట్ వల్ల తెలంగాణకు నష్టం అని తెలిసి కూడా వ్యతిరేకించలేదు. వ్యవసాయ చట్టాల పట్ల ద్వంద్వ వైఖరి చూపించారు. పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని ఆర్టికల్స్ 15,16 చెప్తున్నాయి. 50శాతం రిజర్వేషన్ సీలింగ్ రాజ్యాంగంలో లేదు.అది సుప్రీంకోర్టు తీర్పు. దాన్ని తీసుకొచ్చి రాజ్యాంగం మీద రుద్దారు. ఆ సీలింగును చాలా రాష్ట్రాలు పాటించట్లేదు. తెలంగాణ రాష్ట్రం మాత్రం పాటిస్తుంది. ఇది తప్పు కాదా? బిసి జనగణన చేయాలని రాజ్యాంగం చెప్తోంది. ఆర్టికల్ 340 ప్రకారం బిసిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వాలు చేపట్టాలి. రాజ్యాంగం కులగణన వద్దని ఎక్కడ చెప్పిందో కెసిఆర్‌కే తెలియాలి. పేదరికం పెరగడానికి, చైనా సింగపూరులా మన దేశం అభివృద్ధి చెందక పోవడానికి సోషలిస్ట్ ఆర్థిక విధానం వదిలేసి బడా కార్పొరేట్ కంపెనీలకు, బహుళజాతి కంపెనీలకు ఉపయోగపడే నూతన ఆర్థిక విధానాలు అమలు చేయడమే అని కెసిఆర్ గుర్తించాలి. రాజ్యాంగంలో చెప్పుకున్న సోషలిస్ట్ విధానం అమలు చేస్తే చాలు. దానికి కొత్త రాజ్యాంగం దేనికి?గవర్నర్ వ్యవస్థను అన్ని పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయి. ఆ వ్యవస్థనే మొత్తంగా రద్దు చేయటం మంచిది. రాష్ట్ర ప్రభుత్వాలను చెప్పుచేతుల్లో పెట్టుకోవడానికి, కొంతమందికి పదవులు ఇవ్వడానికి తప్ప, దాని వల్ల లాభం లేదు. ఈ విషయంలో రాజ్యాంగ సవరణ చేసుకోవచ్చు.రాష్ట్రాల జాబితాలో కేంద్రం జోక్యం చేసుకోకుండా బలమైన సవరణ చేసుకోవచ్చు. ఉమ్మడి జాబితాను రద్దు చేయాలి. కేవలం దేశ సరిహద్దు భద్రత, మిలటరీ, విదేశాంగ విధానం, కరెన్సీ ముద్రణ అనే అంశాలు మాత్రమే కేంద్రం పరిధిలో ఉండాలి. విద్య, వైద్యం, పరిశ్రమలు, రహదారులు, టెలీ కమ్యూనికేషన్స్, అంతరాష్ట్ర, అంతర్జాతీయ వ్యాపార ఒప్పందాలు, విద్యుత్, నదీజలాలు, పన్నులు, సుంకాలు వంటి అంశాలన్నీ రాష్ట్రాలకే ఉండాలి. ఇందుకు అవసరమైన సవరణలు చేసుకునే వెసులుబాటు మన రాజ్యాంగంలో ఉన్నది.

# మోదీ వ్యతిరేక 'ఫ్రంట్' సఫలమయ్యేనా?




అస్థిరత, అసమతుల్యత, కల్లోలాల మధ్య స్థిరత్వం ఏర్పడుతుందని భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీత ఇల్యా ప్రిగోజిన్ రచించిన 'ఆర్డర్ అవుట్ ఆఫ్ కేయాస్' పుస్తకానికి ముందు మాట రాసిన అల్విన్ టాఫ్లర్ అన్నారు. మనం సమస్యల్ని చిన్న చిన్న ముక్కలు చేసుకోవడంలో సమర్థులం కాని వాటిని మళ్లీ కలిసికట్టుగా మార్చుకోవడం మరిచిపోతామని ఆయన చెప్పారు. భారతదేశం ఎప్పటికప్పుడూ ఈ అస్థిరతల మధ్య స్థిరత్వాన్ని సాధించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అది ఎప్పటికప్పుడు అసాధ్యంగా మారుతోంది. భారత రాజకీయాలకు స్థిరత్వాన్ని, ప్రశాంతతను తేవడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. ప్రతి దశాబ్దానికోసారి ఒక దశ ముగిసి మరో కొత్త దశను అన్వేషించాల్సిన పరిస్థితి, ప్రజాస్వామ్యాన్ని పునఃస్థాపించాల్సిన అవసరం ఏర్పడుతోంది.భారత రాజకీయ దృశ్యం ఇప్పుడు అస్థిరంగా ఉన్నదా? అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, వివిధ పార్టీలను, వివిధ భావజాలాలు గల వారిని, వివిధ వర్గాలను మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో, ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలమైందా? భిన్నత్వంలో ఏకత్వాన్ని నమ్ముతామని, భారతీయతకు ప్రాధాన్యతనిస్తామని చెప్పే భారతీయ జనతా పార్టీ అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తోందా, అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా భావిస్తోందా, విమర్శించిన వారిని శత్రువుల గాట కడుతోందా అన్న చర్చలు సాగుతున్నాయి. మెజారిటీ ప్రజలు ఒకే మతం వారు ఉన్న భారతదేశంలో అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించే బిజెపియే ఒక సమతుల్యత సాధించకపోతే ఇంకెవరు సాధించగలరు? అన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ ప్రశ్నలతోనే బిజెపి వ్యతిరేక పార్టీలన్నీ ఇవాళ సంఘటితమవుతున్నాయి. అవి సఫలం కాగలవా, లేదా అన్న చర్చ అటుంచితే, గతంలో కూడా ఇలాంటి పరిణామాలకు దృష్టాంతాలు ఉన్నాయి. నిజానికి నరేంద్రమోదీకి ముందు కాంగ్రెస్ నేత ఇందిరాగాంధీకి కూడా అంతే ఆకర్షణ, అంతే మెజారిటీ లభించింది. అయితే ఆమె ఒక నియంతగా వ్యవహరించడం మూలంగా దేశంలో అస్థిరత ఏర్పడింది. ఆ సమయంలో ఇందిరాగాంధీ నిరంకుశ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన ఒక శక్తిగా జనతాపార్టీ ప్రభవించింది. ఆనాడు ప్రతిపక్ష పార్టీలను కలిసికట్టుగా ఒకే వేదికపైకి తేవడంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం ఒక శక్తిమంతమైన ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఉద్యమానికి కారణమైన ప్రధానాంశాలకు సిద్ధాంతంతో సంబంధం లేదు కాని ఉద్యమంలో పాల్గొంటున్న వారందరికీ ఒక స్థిరమైన, సంస్థాగత ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాలనకు ప్రజలు కోరుకుంటున్న ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించకపోతే ఉద్యమ లక్ష్యాలు నెరవేరవు. 'ఈ ఉద్యమంలో ఉన్న వారందరూ తమ వేర్వేరు గుర్తింపులను వదిలిపెట్టి ఒకే పార్టీగా విలీనం కావాలి, కాంగ్రెస్ పార్టీని గద్దె దించడంపై దృష్టిని కేంద్రీకృతం చేయాలి' అని లాల్ కృష్ణ ఆడ్వాణీ 1975లో పిలుపునిచ్చారు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, కాంగ్రెస్‌కు సంస్థాగత ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలని నాడు వివిధ పార్టీలు నిర్ణయించాయి. కేవలం కాంగ్రెస్ వ్యతిరేకత పైనే మాత్రం కాకుండా కార్యక్రమాలపై కూడా ఐక్యత ఏర్పడాలని ఆ పార్టీలు భావించాయి. ఇందిరాగాంధీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా జనతా పార్టీ ఆవిర్భవించింది. జనసంఘ్, కాంగ్రెస్(ఓ), సోషలిస్టు పార్టీ, లోక్‌దళ్‌కు చెందిన సభ్యులంతా కొత్త పార్టీగా విలీనమయ్యేందుకు అంగీకరించారు. వేర్వేరు భావజాలాలకు చెందిన మధులిమాయే, రాంధన్, సురేంద్ర మోహన్‌తో పాటు ఆడ్వాణీని కూడా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరిగా నియమించారు. మొరార్జీ దేశాయ్ అధ్యక్షుడుగా చరణ్‌సింగ్ ఉపాధ్యక్షుడుగా 28 మంది సభ్యులతో కూడిన జాతీయ కార్యవర్గ కమిటీని ప్రకటించారు. దళిత నేత జగ్జీవన్ రామ్ లాంటి నేతలు తిరుగుబాటు చేసి కాంగ్రెస్ ఫర్ డెమాక్రసీ అనే పార్టీని ఏర్పాటు చేశారు. అందులో ఇందిరా విధేయులుగా ఉన్న బహుగుణ, నందినీ శతపథి వంటి నేతలు కూడా చేరారు. ఈ పార్టీని కూడా జనతాపార్టీలో విలీనం చేశారు. నాడు ప్రజలు జనతాపార్టీకి 542 సీట్లలో 295 సీట్లు కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీకి 34.52 శాతం ఓట్లు రాగా, జనతాపార్టీకి 41.32 శాతం ఓట్లు లభించాయి. రాయబరేలీలో ఇందిరాగాంధీ, అమేథీలో సంజయ్ గాంధీ ఓడిపోయారు. ఇవాళ బిజెపికి ఉన్నదానికంటే ఎక్కువగా నాడు జనతాపార్టీకి, మిత్రపక్షాలకు 364 సీట్ల భారీ మెజారిటీ లభించింది, అందువల్ల ఎమర్జెన్సీ కాలంలో ప్రవేశపెట్టిన క్రూరమైన చట్టాలను ఎత్తివేయడం పెద్దగా కష్టం కాలేదు.నిజానికి జనతాపార్టీ ఒక గొప్ప ప్రయోగం. దేశ ప్రజలకు ఆకాంక్షలు, ప్రయోజనాలను సమాఖ్య స్ఫూర్తితో అమలు చేసేందుకు అవకాశం ఆ పార్టీకి లభించింది. కాని ప్రజలు ఎంత మెజారిటీ ఇచ్చినప్పటికీ అది అంతర్వైరుధ్యాల వల్ల, సైద్ధాంతిక విభేదాల వల్ల కుప్పకూలిపోయింది. నాడు ఆడ్వాణీ కోరుకున్నట్లు ప్రభుత్వ పాలనకు ప్రత్యామ్నాయ మార్గం చూపించడంలో అది ఎందుకు విఫలమైంది? అందులో బిజెపి పాత్ర ఎంతవరకు ఉన్నది అన్నది వేరే చర్చనీయాంశం. కాని కాంగ్రెస్ మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెసేతర ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న ప్రతిపక్షాల కలలు ఫలించలేదు. మళ్లీ దశాబ్దం తర్వాత చరిత్ర పునరావృతమైంది. ఇందిర మరణానంతరం రాజీవ్‌గాంధీకి బ్రహ్మాండమైన మెజారిటీ వచ్చినా ఆయనా స్థిరత్వం సాధించలేకపోయారు. 1988 ఆగస్టులో బిజెపి, వామపక్షాలతో సహా ఏడు ప్రతిపక్ష పార్టీలు నేషనల్ ఫ్రంట్ పేరుతో కలిసికట్టుగా ముందుకు వచ్చాయి. ఎన్టీరామారావును అధ్యక్షుడుగా, విపి సింగ్‌ను కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. విపి సింగ్ నేతృత్వంలోని జనమోర్చా, చంద్రశేఖర్ నేతృత్వంలోని జనతాపార్టీ, లోక్‌దళ్‌లోని దేవీలాల్, అజిత్‌సింగ్ వర్గాలు విలీనమై జనతాదళ్‌గా ఆవిర్భవించాయి. 1989 ఎన్నికల్లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పతనమై జనతాదళ్ అతి పెద్ద పార్టీగా అవతరించింది. బిజెపి మద్దతుతో ప్రధానమంత్రి అయిన విపి సింగ్ కూడా ప్రభుత్వాన్ని సాగించలేకపోయారు. ఆ రకంగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం ఏర్పర్చడంలో బిజెపి, ఇతర కాంగ్రెసేతర ప్రతిపక్షాలు మరోసారి విఫలమయ్యాయి. విపి సింగ్ ప్రభుత్వం కొనసాగి ఉంటే దేశంలో ఎలాంటి మార్పులు జరిగేవి అన్నది మరో చర్చనీయాంశం.ఆ తర్వాత వచ్చిన చంద్రశేఖర్ ప్రభుత్వం అయినా, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలైనా కాంగ్రెస్ మద్దతుతోనే కొనసాగాయి కనుక వాటికొక సైద్ధాంతిక భూమిక లేకపోయింది. యునైటెడ్ ఫ్రంట్ కొంతలో కొంత ఉమ్మడి కార్యాచరణ ద్వారా ప్రభుత్వం నిర్వహించాలని ప్రయత్నించింది. నిజానికి దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలతో చర్చలు జరిపి అన్నిటి ఆమోదంతో నిర్ణయాలు జరిపిన సమాఖ్య స్ఫూర్తి యునైటెడ్ ఫ్రంట్ కాలంలో కనపడేది. పెట్రోల్ ఒక్క రూపాయి పెంచాలన్నా సుదీర్ఘ చర్చలు జరిగేవి. కానీ కాంగ్రెస్ అధికార దాహం యునైటెడ్ ఫ్రంట్ కొనసాగేందుకు ఆస్కారం ఇవ్వలేదు. కాంగ్రెస్ కుత్సిత వ్యవహారాల మూలంగానే బిజెపి దేశంలో క్రమంగా బలపడేందుకు అవకాశం ఏర్పడిందనడంలో సందేహం లేదు. తన ప్రాభవం పడిపోయినందువల్లే బిజెపి నుంచి తనను తాను రక్షించుకునేందుకు అనేక పార్టీలతో కలిసి యుపిఏ ప్రభుత్వాన్ని నిర్వహించక తప్పలేదు. ఈ పదేళ్ల కాలంలో బిజెపి క్రమంగా పుంజుకుంటూ ఒక మెజారిటీ పార్టీగా అవతరించడానికి యుపిఏ ప్రభుత్వ వైఫల్యాలే కారణమయ్యాయనడంలో సందేహం లేదు. నిజానికి వివిధ పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం లభించిన యుపిఏ దేశంలో సమాఖ్య స్ఫూర్తిని గౌరవించే నిర్మాణాత్మకమైన పార్టీగా ప్రజల ఆమోదం పొందేందుకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదు.

2014లో నరేంద్రమోదీ అతి పెద్ద మెజారిటీతో అధికారంలోకి రావడానికి వెనుక దేశంలో స్థిరత్వం కోసం అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రజల నిరీక్షణ ఉందనడంలో సందేహం లేదు. కాని మోదీ ప్రజల మనోభావాలకు అనుకూలంగా పనిచేయగలిగారా, ప్రజల్లో ఆయన పాలన పట్ల ఏర్పర్చుకున్న ఆకాంక్షలు సడలిపోతున్నాయా అన్న అంశాలపై చర్చ ప్రారంభమైంది. ఆయన ఉపన్యాసాలు కూడా యాంత్రికంగా మారిపోతున్నాయని ఎన్నికల సభల్లో కనపడుతున్న ప్రతిస్పందనను బట్టి అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో గతంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన జనతాపార్టీ, నేషనల్ ఫ్రంట్ ప్రయోగాలు పునరావృతమవుతాయా అన్న చర్చ ప్రారంభమైంది. ఈ ప్రయోగాలు నిజానికి విఫలమయ్యాయి. ఒకరకంగా ప్రజల ఆకాంక్షలను అవి వమ్ము చేశాయి.

ఈసారి కూడా మమతా బెనర్జీ, కెసిఆర్, స్టాలిన్ తదితరులు సమావేశమై భావి కార్యాచరణను రూపొందించేందుకు సిద్ధమవుతున్నారు. ఉత్తరప్రదేశ్ ఫలితాల సరళితో నిమిత్తం లేకుండా వారు సన్నద్ధమవుతున్నప్పటికీ యూపీ ఎన్నికల ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా మారితే వారికి మరింత ఊపు లభిస్తుందనడంలో సందేహం లేదు. నరేంద్ర మోదీని ఎంతవరకు ఢీకొనగలరో వారికి స్పష్టత ఏర్పడుతుంది. కాంగ్రెస్ పార్టీ గురించి వారు ఆలోచించడం లేదు. వారిది జనతా ప్రయోగం అవుతుందా, నేషనల్ ఫ్రంట్ ప్రయోగం అవుతుందా, దేశం కనీవినీ ఎరుగని వినూత్న ప్రయోగం అవుతుందా అన్నది కూడా ఇప్పుడే చెప్పలేం. ఒక్కటి మాత్రం వాస్తవం. ఇప్పటివరకు కాంగ్రెస్ లేదా బిజెపి మద్దతు లేకుండా కేంద్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు 30 నెలలు కూడా అధికారంలో లేవని భావి ప్రయోగాలు చేయనున్న వారు తెలుసుకోవాలి. అందువల్ల గత అనుభవాల నుంచి దేశానికి ఏది ముఖ్యమో తేల్చుకునే విజ్ఞతను ఏర్పర్చుకోవాల్సిన చారిత్రక అవసరం మాత్రం ఉన్నది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనేం, దేశానికి సుస్థిరత, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడగలగిన సమాఖ్య స్ఫూర్తిగల ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడడం అవసరం. అల్విన్ టాఫ్లర్ అన్నట్లు అస్థిరతల నుంచే స్థిరత్వం ఏర్పడక తప్పదు.

## రగులుతోంది..రగులుతోంది..

రగులుతోంది రగులుతోంది
మా గుండె రగులుతోంది
మీరు మాట మార్చితే
మా రక్తం మరుగుతోంది
కొట్టకండి కొట్టకండి కపటం చేసి
మా కడుపులు కొట్టకండి ద్రోహం చేసి
ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి నిర్మించుకున్న
పరిశ్రమను అమ్మకండి అమ్మకండి
ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి నిర్మించుకున్న
పరిశ్రమను అమ్మకండి అమ్మకండి
తల్లి నుండి బిడ్డను వేరు చేసే
ఆ ప్రైవేట్ వాడికి అమ్మకండి
తల్లినుండి బిడ్డను వేరు చేసే
ఆ ప్రైవేట్ వాడికి అమ్మకండి
రగులుతోంది రగులుతోంది
మా గుండె రగులుతోంది
మీరు మాట మార్చితే
మా రక్తం ఉడుకుతోంది !
ఆనాడు ఐకమత్యంతో
తెల్ల వాడిని తరిమికొట్టాం కదరా
వాడు తోలు మార్చి
మళ్ళీ చొరబడుతున్నాడు నువ్ చూడరా
కదలిరా కదలిరా కదలిరా సోదరా
కన్న తల్లి నీ నేలను కాపాడుట నీ బాధ్యతరా
తరలిరా తరలిరా తరలిరా సోదరా
ఇక మౌనం వీడి సర్కారును ప్రశ్నించరా
తప్పు లెక్క వేసి కళ్ళు కప్పిన
ఆ కసాయి వాడి వెన్నెముక కరిగేలా
గర్జించి చెప్పరా
తమనంపల్లి అమృతరావు ఆత్మ శాంతించేలా
ప్రతి తెలుగువాడు గర్వించేలా చెప్పరా
విశాఖ ఉక్కు మన ఆంధ్రుల హక్కు
విశాఖ ఉక్కు మన ఆంధ్రుల హక్కు.

..ఆ

## బెదరం...చెదరం

ఎవరో ఎగరమంటే ఎగరడానికీ
వీధుల్లో అరవడానికీ వారేం కిరాయి
జెండాలు మోసే తురాయిలు కారు
చదువు లేకనే పదవులందే మంత్రులూ కారు
విద్యార్హతలతో నెగ్గి కొలువైన ఉద్యోగులు
చెప్పిన మాట తప్పి మడమ తిప్పితేనే
కుప్పిగంతుల వంకర తోకలు సరి చేస్తూ
సమ్మె కట్టారూ పోరుబాట పట్టారు
వారు ఎన్నికల వాగ్దానాల మూట విప్పి
సంధించే శరాలకు మతి చలించి
ఆడలేక ఓటి మద్దెల మాటలు జారుతున్నారు

శ్రమకు పెట్టే కోతే సిరిపరుల సంపద
కోత గుండె కోతైతే లేచేదే శ్రముల పిడికిలి
కోత తగ్గింపుకూ శ్రమ వాటా పెంపుకూ
కష్ట జీవులు పట్టే ఆయుధమే సమ్మె
చికాగో సమ్మె రక్తపాత చిహ్నావే ఎర్రజెండా
అందుకే అదంటే సిరిపరులకే కాదు
వారి కాపరులకూ కలవరం, కంపరం
ఎర్రగుడ్డ చూస్తే దొంగబిడ్డ బెదురు గొడ్డేగా

ఎన్నికల ముందు అన్నలైన టీచర్లను
ఇప్పుడు దున్నల్లా చూస్తున్నారా?
గృహం, స్కూళ్లను బందెలదొడ్లుగా చేసి
పోలీసులతో నిర్బంధాలకు దిగారు
గుర్తుంచుకోండి టీచర్లంటే
ప్రేమతో బోధించే గురువులే కాదు
దారి తప్పితే దండించడమూ తెలిసినోళ్ళు
మాట తప్పకుండా, మడమ తిప్పకుండా
నువ్వు విన్నావూ నువ్వున్నావూ
అనిపించుకో.

..అ

## పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం విప్ గాంధీ



శేరిలింగంపల్లి –ప్రజా పాలన /న్యూస్ :తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తిప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై తెలంగాణ రాష్ట్రంలో దేశం లో ఎక్కడా లేని విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈ రోజు బొటానికల్ గార్డెన్ చౌరస్తా వద్ద కార్పొరేటర్లు హమీద్ పటేల్ , జగదీశ్వర్ గౌడ్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , పూజిత జగదీశ్వర్ గౌడ్ , మంజుల రఘునాథ్ రెడ్డి , రోజా దేవి రంగరావు, మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మన దహన కార్యక్రమం చేసి, నిరసన తెలిపిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ . ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ముక్తకంఠంతో కండిస్తున్నాం అని, ఇలాంటి వ్యాఖ్యలు గరహనీయం అని,ఆక్షేపనియం అని, వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రవీందర్ ముదిరాజు, రంగరావు, డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, రాజు యాదవ్, కృష్ణ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, గౌతమ్ గౌడ్, సమ్మారెడ్డి, తెరాస నాయకులు ,కార్యకర్తలు,మహిళ నాయకులు,శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లతో పోరాటాలను ఆపలేరు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 16 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ఒక లక్ష తొంభై వేళా ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముందు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పార్టీ నాయకులతో కలిసి శాంతి యుతంగా నిరశన తెలపడానికి వెళ్ళితే పోలీస్ అధికారులు వైయస్ షర్మిలను బలవంతంగా అక్రమ అరెస్ట్ చేయటం మహా దారుణం ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకుల గొంతు నొక్కి అక్రమ అరెస్ట్ లు చేయటం సరైన పద్ధతి కాదు ఒక మహిళ నాయకురాలు అని చూడ కుండ వైయస్ షర్మిలను బలవంతంగా అరెస్ట్ చేయటం సారి అయినది కాదు అన్నారు వైయస్ షర్మిల పార్టీ ఏర్పాటు చేయక ముందు నుండి ఒక డైనమిక్ మహిళ నాయకురాలిగా ప్రజా సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై అలుపెరుగని పోరాటం చేస్తుంది అన్నారు ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక నియంతలా వ్యవర్తిస్తూ పోలీస్ బలగాలతో ఉద్యమలుచేస్తున్న నాయకుల గొంతు నొక్కి అక్రమ అరెస్ట్ లు చేయిస్తున్నాడు అన్నారు ఉద్యమలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యింది నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు గుర్తు చేస్తున్నాం అన్నారు అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరు ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న ఒక లక్ష తొంభై వేళా ఉద్యోగలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి అన్నారు లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో ఉద్యమాలు వేగవంతం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని హెచ్చరిస్తున్నాం.

## అమలుకు నోచుకోని హామీలివ్వడంలో కేసీఆర్ దిట్ట

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : అమలుకు ఆచరణకు నోచుకోని హామీలు ఇవ్వడంలో కేసీఆర్ దిట్ట అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి విమర్శించారు. ఈ నెల 26న వికారాబాద్ జిల్లా పరిధిలోని పరిగి నియోజకవర్గం లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మహాసభ నిర్వహించనున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి స్వగృహంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రద్దు చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని దెప్పి పొడిచారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు సృష్టించిన ఘనత సిఎం కేసీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. 10 టిఎంసిల నీటిని నిల్వ చేసే ప్రాజెక్టును నిర్మించాలని కోరారు. ఉత్తర తెలంగాణలో చేసిన అభివృద్ధి పనులు దక్షిణ తెలంగాణకు దక్కడం లేదన్నారు. 14 ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేయడంలేదని ఘాటుగా స్పందించారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు. 209 ఎకరాలలో దామగుండంలో నేవీ రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, కలో?డ నర్సిములు, కమాల్ రెడ్డి, కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, వేణుగోపాల్ రెడ్డి, జె.వెంకట్ రెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్లో జీత్ క్రికెట్ అకాడమీని ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) : క్రీడలు శరీర దారుడాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్లోని ఆదిత్య హాస్పిటల్ సమీపంలో జీత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షులు ఏ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీత్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ హాజరై ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రికెట్ తోపాటు వాలీబాల్ ,ఫుట్బాల్ ,స్విమ్మింగ్ పూల్ లాంటివి ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని గుర్తు చేశారు. క్రీడ మైదానాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే అక్కడ నిర్వహించేందుకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ క్రీడాకారులతో సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సహ పరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు గరిక సుధాకర్, చింతల నరసింహారెడ్డి, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, బింగి భరత్, మస్కా సుధాకర్ స్వీట్ హౌస్ రాజు, అన్య వెంకటేష్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు జ్ఞాన మందిరం లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం..



పాలేరు పిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తరామదాసు ధ్యానమందిరం లో వున్నం బ్రహ్మయ్య గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు జరపాలని %ు=ా% పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నేలకొండపల్లి తెరాస మండల అధ్యక్షుడు ఉన్నాం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తరామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నాం బ్రహ్మయ్య , మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్రంలో ని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రైతుబంధు,24 గంటల కరెంటు, ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ను మరింత అభివృద్ధి లోకి తీసుకెళ్తారని ఉన్నాం బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడుమాజీ సర్పంచి వంగవీటి నాగేశ్వరరావు, టౌన్ సెక్రటరీ మండల యూత్ అధ్యక్షుడు గొలుసు రవి , కో ఆప్షన్ సభ్యుడు యం డి వాజిద్,మాజీ ఉపసర్పంచి రాజు పుత్ర శ్రీనివాస్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ నెంబరు కొండ కనకప్రసాద్, కూరాకుల నాగేశ్వరరావు, గోరింట్ల చంటి, తన్నీరు సత్యనారాయణ, కడియాల నగేష్, మాదాసు ఆదాం, తదితరులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 16 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మంచాల మండల ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ0 కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మరియు మంచాల మండల ఎంపిటీసీ నరేందర్ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం ఎం న్ ఆర్ యువసేన అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి వివిధ గ్రామాల అరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ,రావుల భాష మరియు మాజీ సర్పంచ్ సుంకరి. పాండు,గ్రామ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ, రమేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావాలి. బుగ్గరాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మరియు అరుట్ల గ్రామ యత్ కాంగ్రెస్ నాయకులు మరియు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాకరవాయి హై స్కూల్ ఇంచార్జి హెచ్ఎం శ్రీనివాసులు తక్షణమే సస్పెండ్ చేయాలి..







పాలేరు పిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి : తిరుమలాయపాలెం హై స్కూల్ ఎదుట ధర్నా చేయడం జరిగింది .విద్యార్థుల పై చెయ్యి చేసుకున్న కాకరవాయి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ సస్పెండ్ చేయాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. పి. డి. యస్. యూ పాలేరు డివిజన్ కమిటీపాఠాలు అర్థమయ్యే విధంగా చెప్పామని అడిగిన మహిళ విద్యార్థులను కోటిన కాకరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాసును పై తక్షణమే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ కాకరవాయి ఇన్చార్జి ప్రధానపాధ్యాయులు శ్రీనివాసరావుపై ఇంతవరకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చోటు తక్షణమే ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ సార్ ని సస్పెండ్ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఎంఈఓ శ్రీనివాస్ సార్ డి ఓ గారి దృష్టికి తీసుకెళ్లిన కూడా ఇంతవరకు పట్టించుకోకుండ వ్యవహరిస్తున్నారుఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు స్పందించాలని కోరుతున్నాము ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో చేసే ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు వెళ్ళకుండా వారి వ్యక్తిగత పనులు చేసుకునే పరిస్థితి కనిపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరాలు నేర్పాల్సిన చేతులే నీ పాటలు బోధించమని అడిగితే సమయానికి పాఠశాలకు రాకుండా క్లాసులు చెప్పకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఉపాధ్యాయు లు నేడు ఖమ్మం జిల్లాలో కనిపిస్తున్నారని దానికి నిదర్శనమే కాకర హై స్కూల్ ఇన్చార్జి హెచ్ ఎం శ్రీనివాసులు అని ఇలా ఎంతోమంది రాజకీయ అధికారం తోటి విద్యాసంస్థలలో నాశనం చేసిన దౌర్భాగ్య పరిస్థితి కనిపిస్తోందని తక్షణమే ఇలాంటి ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. పిడిఎస్యు నాయకులు నరేష్ తిరుమల్ రాజేష్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గోపనపల్లి మస్తాన్ ,జిల్లా నాయకులు లక్ష్మణ్, వినయ్, సతీష్, పృధ్వి, కరుణ్, శ్రీకాంత్ రవి ,రాకేష్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



బోనకల్ ,ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశానుసారం బోనకల్ మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం టిఆర్ఎస్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వెనిగండ్ల మురళి, టిఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, తెళ్లూరి రమేష్, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, బోనకల్ సహకార సంఘం డైరెక్టర్ భూక్యా సైదులు, కొనకంచి నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నెహ్రూ నగర్లో మహిళల కల సహకారం కోసం మహిళా భవన్ ప్రారంభోత్సవం మరియు ఎన్నో ఏండ్ల నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి భరత్ నగర్ రోడ్ నెంబర్ 10 లో గల సివరాజ్ పైప్లైన్ శంకుస్థాపన కార్యక్రమాలను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డి ఈ నాగమణి, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ ,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, గంగిడి కృష్ణారెడ్డి, జెసిబి రాజు, సూరం శంకర్, శివ,బాల కుమార్ ,నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింగరావు, జలంధర్, కుమార్, దయాకర్ రెడ్డి,ముత్తినేని జగదీష్, తాళ్ల బాల కృష్ణ, మంజుల గౌడ్, బీన పల్లి స్వరూపారాణి, కొట్టాల బాలరాజ్, శ్రీకాంత్, రాజు ,కృష్ణ, బొడ్డుపల్లి లింగం, అలాగే భరత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాండ్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అరవింద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 22 శాంసంగ్ స్మార్ట్ ఫోన్ లను అందచేసినప్రభుత్వ విప్పు గాంధీ, డి ఎం హెచ్ ఓ డా. స్వరాజ్యాలక్ష్మి



శేరిలింగంపల్లి – ప్రజాపాలన/ న్యూస్ :డివిజన్ పరిధిలోని హాఫీజ్పేట్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , డి ఎం హెచ్ ఓ డా. స్వరాజ్యాలక్ష్మి , డిప్యూటీడి ఎం హెచ్ ఓ డా. సృజన , డా. వినయ్ తో కలిసి ఆశా వర్కర్లకు 22 శాంసంగ్ స్మార్ట్ ఫోన్ లను అందచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా సిబ్బందికి ఈ స్మార్ట్ ఫోన్ లు సమాచార సేకరణలో ఎంతగానో తోడ్పడుతాయి అని , క్షేత్ర స్థాయిలో ప్రజలలోకి వెళ్ళినప్పుడు ఫీవర్ సర్వే, బిపి, షుగర్, ప్రెగ్నెన్సీ వంటి సర్వే వివరాలను ఈ స్మార్ట్ ఫోన్ ల ద్వార సులభంగా నిక్షిప్తం చేయడానికి తోడ్పడుతాయి అని , ఎంతో ఉపయోగకరమైనవి అని , డాక్టర్ లకు , ఉన్నతాధికారులకు అనుసంధాన కర్తలుగా పనిచేయాలని వీటిని చక్కగా సద్వినియోగపర్చుకొని సత్ఫలితాలను ఇవ్వాలని ,వీటిని సక్రమంగా వినియోగొంచుకోవలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ , మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , తెరాస నాయకులు వాలా హరీష్ రావు, బాలింగ్ యాదగిరి గౌడ్, వెంకటేష్ గౌడ్, సుదేశ్ కుమార్, సబీర్ ,కాజా మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో సుపరిపాలన స్థాపికుడు సీఎం కెసిఆర్

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ సుపరిపాలన స్థాపకుడని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ గూడెం కమల్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దృఢసంకల్పంతో ఉద్యమమే ఊపిరిగా గల్లీ నుండి ఢిల్లీ దాకా ఉవ్వెత్తున ఎగసిపడి పోరాట ప్రతిమను చూపిన దార్శనికుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. స్వరాష్ట్రాన్ని సాధించి కొత్త చరిత్ర సృష్టించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని గుర్తు చేశారు. అందరి దీవెనలతో ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా సంక్షోభంలోను సంక్షేమాన్ని అందిస్తున్న పరిపాలనాధక్షుడని అన్నారు. వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పల్లెట ప్రగతిని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వికారాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ లేని అక్రమించి వెంచర్లు నిలుపుదల చేసిన ఎంపీడీవో జమల రెడ్డి..







పాలేరు పిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి పైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింహారావు అణు డెవలపర్ చేపట్టిన అక్రమ లే అవుట్ను వెంచర్ల ఈరోజు ఉదయం నేలకొండపల్లి ఎంపీడీవో జమల రెడ్డి, మరియు ఎం పి ఓ శివ, ఏ ఎస్ ఐ రాఘవయ్య, పోలీస్ అధికారులతో కలిసి అక్రమ వెంచర్లు జరుగుతున్న పనులను నిలిపి వేయడం జరిగినది ,గ్రామ పెద్దలు,గ్రామ కార్యదర్శి, సమక్షంలో నిలిపివేయడం జరిగింది. కానీ రెండు గంటల తర్వాత మరలా ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపడుతున్నారు అని తెలిసినది. కాబట్టి అట్టి నిర్మాణం మళ్లీ నిలుపుదల చేయుటం జరిగేది

## కూసుమంచి మండలం ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు..



పాలేరు పిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి :కూసుమంచి మండలంలో జీళ్ళ చెరువు గ్రామంలోనీ చిన్న తిరుపతిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి పుట్టినరోజు సందర్భంగా పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మన రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించాలని మండల పార్టీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆషిఫ్ పాషా, సర్పంచ్ కొండా సత్యం ఎంపీటీసీ అంబాల ఉమా శ్రీను, దేవస్థానం చైర్మన్ బొడ్డు నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు సోషల్ మీడియా అధ్యక్ష,కార్యదర్శి వద్యా బాలకృష్ణ,పల్లెబోయిన శ్రీనివాస్, బీసీ సెల్ కుమ్మరికుంట్ల వీరబాబు, బాలబోయిన రమేష్, వీరవెల్లి వెంకన్న, కత్తి శీను,రాంగోపాల్ మరియు తెరాస పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సరీ ని పరిశీలించిన సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ గీతా రాధిక



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 16 ప్రజాపాలన ప్రతినిధి. :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో జెబి వెంచర్లో నర్సరీని పట్టణ ప్రకృతివనాన్ని పరిశీలించినచ సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ గీతారాధిక. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసఫ్ ఖాన్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రణవ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కప్పటి రాజు, నర్సరీ ఇన్చార్జ్ కరుణ, నంది కొండ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## చేయి చేయి కలుపుదాం తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలుపుకుందాం : డా.కోట రాంబాబు




మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధిమధిర మండలం కాజీ పురం గ్రామం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి కోటా రాంబాబు హాజరై బుధవారం నాడుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలుపుకుంధాం కార్యక్రమంలో భాగంగా ప్రోహిబిషన్ ఎక్సయిజ్ శాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఈ రోజు మధిర మండల పరిధిలో ఖాజిపురం గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.కోట రాంబాబు గారు మాట్లాడుతూ.యువత అందరూ కూడా మాదకద్రవ్యాలుకు దూరంగా వుండాలని, అవి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రమాదం వుంది అని అన్నారు. మాదక ద్రవ్యాలు అనేక రూపాలలో లభిస్తాయి అని, ఇవి ధూమపానం మద్యపానం కంటే తీవ్రమైన ప్రభావం చూపి వీటి భారిన పడిన వ్యక్తులకు వ్యసనం గా మారి వారిని ప్రమాదకరమైన స్థాయికి తీసుకెళ్తాయి అని అన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్న యువత వాటి మత్తులో మునిగి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా కోల్పోతున్నారు అని, వీరు వాటికి పూర్తిగా భానిసలు అయ్యి నేరాలకు పాల్పడుతున్నారు అని, జ్ఞాపకశక్తి కోల్పోయి చివరకు డిప్రెషన్ కు గురయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు.కావున తల్లితండ్రుల కష్టాన్ని తెలుసుకొని కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన అన్నారు... మన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో యువత అందరూ కూడా పాలుపంచుకొని మాదకద్రవ్యాలను తరిమి కొట్టి తెలంగాణ లోనే మన మధిరను డ్రగ్స్ ఫ్రీ మండలంగా తీర్చిదిద్దుకోవాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ శారవాని రూరల్ ఎస్ఐ ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధిరలో నిరుద్యోగ నిరసన దీక్ష




మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు లిశివసేన రెడ్డిలి పిలుపు తో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లిరేవంత్ రెడ్డిలి మరియు తెలంగాణ శాసనసభాపక్ష నేత శ్రీ లిమల్లు భట్టి విక్రమార్కలి ఆదేశాలతో తో ఈరోజు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ అధ్యక్షతన నిరుద్యోగ నిరసన దీక్షను చేపట్టడం జరిగింది ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ల చేతుల మీదుగా నిరుద్యోగ నిరసన దీక్షలో ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా లిసూరాటి నవీన్ రెడ్డిలి మాట్లాడుతూ నిరుద్యోగులకు నోటిఫికేషన్ రిలీజ్ చేయాలని అలాగే నిరుద్యోగ భృతిని ప్రకటించాలని ఆత్మహత్య చేసుకున్న అటువంటివారికి ఐదునిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు నిరుద్యోగ కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడి ప్రగతి భవన్ ముట్టడి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలు చేపట్టి మిమ్మల్ని గద్దె దించడానికి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారుమండల యువజన కాంగ్రెస్ నాయకులు లిఅద్దంకి రవికుమార్‌లి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిరోజు నిరుద్యోగి ఆత్మబలిదానాలు చోటుచేసుకుంటున్నాయని నిరుద్యోగ ఆత్మహత్యల నీ ప్రభుత్వ హత్యగానే భావించాల్సి వస్తుందని వారి కుటుంబాలకు కన్నీరుకు కారణం కేసీఆర్ వారి ఉసురు నీకు తగులుతుందని దుయ్యబట్టారుఅందుకు వెంటనే పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్ రిలీజ్ చేయాలని అర్హులైన అందరికీ నిరుద్యోగ భృతి కల్పించాలని లేనిపక్షంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు లిబందెల నాగార్జునలి నియోజవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు దేవర కొండ రాజీవ్ గాంధీ,యమాల రవి దా రా బాలరాజు దుంప వెంకటేశ్వర్ రెడ్డి ఆదూరి శ్రీనివాస్ బోడిపూడి గోపీనాథ్ కోరం పల్లి చంటి షేక్ బాజీ ముష్వ వెంకయ్య బాబు కర్నాటి రామారావు షేక్ జహంగీర్ మహమ్మద్ అలీ ఎంపీటీసీ జయరాజు కోట నాగరాజు మాగం ప్రసాద్ ఆదిమూలం శ్రీనివాస్ మైలవరపు చక్రి కోట డేవిడ్ చేజర్ల తిరుపతిరావు షేక్ సుభాని సాయి కృష్ణ రాకేష్ సురేష్ కార్తీక్ పుల్లారావు బాలరాజ్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు అనంతరం శెట వీరి దీక్షకి బార్ అసోసియేషన్ అధ్యక్షుల్ను శ్రీనివాస్ వాసంశెట్టి కోటేశ్వరరావు లాయర్ రామరాజు రమేష్ వెంకట్రావు కలిసి నిరుద్యోగ దీక్షక్ను సంఘీభావం తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మేడిపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ పైన ట్విట్టర్ వేదికగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశానుసారం రామంతాపూర్ డివిజన్ తెరాస ప్రధాన కార్యదర్శి జేసీబీ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెరాస నాయకులు గడ్డం రవికుమార్ మాట్లాడుతూ టీపీసీసీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. రేవంత్ రెడ్డికి ఇది తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో శాంతియుత వాతావరణంలో అభివృద్దే ధ్యేయంగా పరిపాలన చేస్తుంటే ప్రతిపక్షాలు జన ఆదరణ చూసి తట్టుకోలేక కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గరిక సుధాకర్, తిప్పని సంపత్, సూరం శంకర్, బాల కుమార్, శ్రీనివాస్, విజయ్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అస్సాం ముఖ్యమంత్రి పై క్రిమినల్ కేసు నమోదుచేయాలని మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఫిర్యాదు



మందమర్రి ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిది: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్ష్యులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష్యురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు ఆదేశానుసారం అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ శర్మ పదవిలో ఉండి భారతదేశ స్వర్గీయ మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ కుమారుడు అయిన ప్రతి పక్ష కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ పై సభ్యసమాజం సిగ్గుపడే విదంగా అనుచిత వాఖ్యలు చేసానటువంటిఅస్సాం ముఖ్యమంత్రి పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మందమర్రి ఎస్సై భూమేష్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అనుచిత వాక్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు. ప్రధాని నరేంద్రమోడి కి చిత్త శుద్ధిఉంటే వెంటనే అస్సాం ముఖ్యమంత్రిన ముఖ్యమంత్రి పదవినుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. ఒక కన్నతల్లిని అవమానించిన ముఖ్యమంత్రికి తల్లి లేదాని అన్నారు. బిజెపి నాయకులు అదికారంలోనికి వచ్చినప్పటినుండి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు తప్ప చేసిందేమిలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష్యులు నోముల ఉపేందర్ గౌడ్, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ముజాహిద్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్ష్యులు ఎండి జమీల్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్ష్ముడు నెరువెట్లశ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లాకోల అనూష, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి షుకూర్, జిల్లా సేవాదల్ అద్యక్ష్యుడు ఎండి హఫీజ్ బీసి సెల్ పట్టణ అద్యక్ష్యుడు మహంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా రెండో రోజు మెగా రక్తదాన సేవా కార్యక్రమం



కోరుట్ల, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి):టిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ కార్యక్రమాల్లో భాగంగా బుదవారం రోజున కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని జగిత్యాల జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత మరియు టీఆర్ఎస్ నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రక్త దానం చేసిన ఐలాపూర్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కుంటాల వికాస్ లింగంపల్లి రఘు మారంపల్లి అంజయ్య మారంపల్లి ప్రణయ్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, ఎంపీపీ తోట నారాయణ , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ మనోహర్ , జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ , సర్పంచులు రాధా సందయ్య , ఇప్ప మంగ రాజేందర్ , భాస్కర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు తోట శ్రీను , టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ , వినోద్, మల్లాపూర్ మండల యూత్ అధ్యక్షులు సతీష్ ,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పుప్పాల నాగరాజు ,బొలిశెట్టి రాజేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



కోరుట్ల, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి ): అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ బుదవారం రోజున జిల్లా ఎస్ పి కార్యాలయాల ముట్టడికి పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుల పిలుపు మేరకు బయలు దేరుతుండగా కోరుట్ల పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేయడం తో కాంగ్రెస్ పార్టీ పోరాటాలను అడ్డుకోలేరని నాయకులు తెలిపారు.అరెస్ట్ అయినవారిలో బోయినిపెల్లి సత్యం రావు ,కొంతం రాజం, తిరుమల గంగాధర్, చిటిమెల్లి రంజిత్ గుప్తా, ఏలేటి మహిపాల్ రెడ్డి ,తుపాకుల బాజన్న, పన్నాల అంజిరెడ్డి,అక్బర్, పోట్ల ఉపేందర్ ,అన్వార్ మొహ్మద్, మొహ్మద్ నబి, మరుపాక సుమన్, సరికెల్ల నరేష్, ఉట్ల సుధాకర్, తాటికొండ తరుణ్ ,తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆందోళనకు దిగివచ్చిన పాలకవర్గం



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 16 ప్రజాపాలన ప్రతినిధి :రోడ్డుప్రమాదంలో గాయపడ్డ మున్సిపల్ కార్మికురాలు మేతరి అనితకు అండగా ఇబ్రహింపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సాల్ పురపాలక సంఘం పాలకవర్గం నిలిచింది. మంగళవారం ఉదయం మాసాబ్‌చెరువు కట్టపై విధులు నిర్వహిస్తుండగా రోడ్డుప్రమాదానికి గురై అనిత తీవ్రంగా గాయపడింది. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.విషయం తెలుసుకున్న తోటి కార్మికులు సీఐటీయూ నేత డి.కిషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పాలకవర్గమే వైద్య ఖర్చులు భరించాలని డిమాండ్ చేశారు.దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కమిషనర్ ఎంఎన్ ఆర్ జ్యోతి ఆధ్వర్యంలో పాలకవర్గం హుటాహుటిన ఆస్పత్రికి చేరుకొని వైద్య ఖర్చులు తామే భరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనిత కోలుకునేంత వరకు జీతభత్యాలు యథావిధిగా చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏ కష్టం వచ్చినా పాలకవర్గం అండగా నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ, నారని కవితాశేఖర్‌గౌడ్, మేతరి అనురాధ దర్శన్, కంబాలపల్లి ధన్‌రాజ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, రేవల్లె యాదగిరి, గుండా ధన్‌రాజ్, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, బచ్చిగళ్ల రమేశ్, మేతరి కుమార్, బ్యాంకు మాజీ డైరెక్టర్లు మేతరి అశోక్, లక్ష్మమ్మ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

బోనకల్, ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: హత్యకు గురైన పాలెపు మహాదేవి ఆత్మకు శాంతి కలగాలని బోనకల్ గ్రామంలో చిన్నారులు,మహిళలు, పాఠశాల విద్యార్థులు సుమారు 200 మంది చిన్నారి మహాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని నల్ల బ్యాడ్జీలు ధరించి, కొవ్వొత్తులతో బోనకల్ ప్రధాన వీధుల గుండా ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ,వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, నాగరాజు, గంగుల శ్రీనివాసరావు, మంద నాగరాజు, మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, బోనకల్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కనగాల లక్ష్మీనారాయణ, ఉప్పెర శ్రీనివాసరావు, చిన్నారులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## కొన్ని దృశ్యాలు

అంగడిబజారు మా చిన్నప్పుడు నేటి తార్రోడ్డుకు తూర్పుదిక్కున కొత్తగా కట్టుకున్న పదిళ్ళు తప్ప అంతా ఖాళీగా ఉండేది. పొలాలు చేసేవాళ్లు. ముప్పయి రూపాయలకు గుంట (121 చదరపు గజాలు) అమ్మితే పిల్లలు పెరిగివస్తున్నారని కొంతమంది స్థలాలు కొని ఇల్లు, గుడిసెలు వేసుకోవడం మొదలైంది.

పెన్సిల్ చెక్కడం ఒక కళ. బ్లేడుతో పెన్సిల్ చెక్కితే వేళ్లు కోసుకుపోయేవి. పెన్సిల్‌తో రాస్తే రబ్బరుతో మలిపేయవచ్చు. అందుకని సార్లు చెప్పినప్పుడు పెన్సిల్‌తో రఫ్ నోట్ బుక్‌లో రాసేవాళ్లం. అన్ని సబ్జెక్టును ఒకటే రఫ్ నోట్‌బుక్‌లో రాసుకున్న తరువాత ఇంటివద్ద సబ్జెక్టు వారీగా నోట్‌బుక్‌లో ఫెయిర్ చేసే వాళ్లం. హ్యాండ్‌రైటింగ్ కోసం ప్రత్యేకంగా నోట్‌బుక్స్ వుండేవి. నాలుగవ తరగతిలో హిందీ భాషను, అయిదవ తరగతితో ఇంగ్లీషు భాషను నేర్పడం ప్రారంభించారు.

చిన్నప్పుడు ఇంకుపెన్నుల వాడకం ఎక్కువ. బాల్‌పెన్నులు లేవు. సిరాబుడ్డిలో కలం ముంచి రాసే పద్ధతి ఉండేది. ఒక చేతిలో దౌతి, మరొక చేతిలో కట్టె పెన్ను కలం తీసుకొని పాఠశాలకు వెళ్ళేవాళ్ళం. చేతికి ఎంత ఎక్కువ సిరా అంటితే అంత సంతోషపడేవాళ్ళం. ఇంకు బిళ్ళలు దొరికేవి. అయినా మేమే ఇంకు స్వయంగా తయారు చేయాలని ఆరాటం. పులిచేరు పండ్లు పిండి బ్లూయింకు తయారుచేశాం. బియ్యంకాల్చి బ్లాక్ యింకు తయారుచేశాం. ఈత ముళ్ళతో కలంలా రాయ వస్తుందేమోనని ప్రయోగాలు చేశాం. మేం కొనే చవక పెన్నులు గడ్డనుండి యింకు లీకయ్యేవి. ఎంతగా వేళ్ళకు ఇంకు అంటుకుంటే అంత ఎక్కువగా రాశామన్నట్టు ఒకరికొకరు చూపించుకుని మురిసిపోయేవాళ్ళం. కారిన యింకును తలవెంట్రులకు రాసుకునేవాళ్ళం. ఎవరైనా తీర్థప్రసాదాలు పెడ్తే తిని తలకు ఆ తడిని రాసుకునేవాళ్ళం.

ముద్రబెండ అనే చెట్టుపూలను యింకులో అద్ది కాగితాల మీద డిజైన్లు అద్దేవాళ్ళం. దాని ముద్ర చక్రంలా అందంగా ఉండేది. రేగుపళ్ళ కోసం వెళ్ళి ఎన్నో ముళ్ళ పాలబడే వాళ్ళం. జిట్టిరేగిపళ్ళు గురివింద గింజలకన్న కాస్త పెద్దగా ఉండేది. వాటిని చప్పరిస్తుంటే ఎంత మధురంగా ఉండేవో. కాని రేగుకంప బాగా గుచ్చుకునేది. తహసీల్ ఆఫీసు ఆవరణలో సారపలుకుల చెట్టు, కుంకుడు కాయల చెట్టు ఉండేది. ఇరికిపండ్ల చెట్టు ఒకటి యిప్పటి ఎల్లయిసీ బిల్డింగ్ సమీపంలో సందిలో ఉండేది. వీటికోసం మా వేట సాగేది. అంగట్లో గలగల చెట్లు మహావృక్షాలుండేవి. వాటిని శిలికేసరి, దురిసెన చెట్లంటారనుకుంటాను. బొడ్డుమల్లె చెట్లు అనే వృక్షాలుండేవి. కాగితం పూలచెట్లను అపురూపంగా పెంచేవాళ్ళు.

జామపండ్ల సీజనులో చీకటితోనే లేచి పొలాల్లో బురదల్లో తిరిగేవాళ్ళం. చిలుకలు కొరికిన పండ్లు బురదలోంచి ఏరుకొచ్చి కాలువలో కడుక్కొని తినేవాళ్ళం. మెట్టపెద్దన్న స్థలంలో, తహసీల్ ఆఫీసులో ఉన్న కుంకుడు చెట్లనుండి కుంకుడు పండ్లు ఏరుకొచ్చి గింజలు తీసి వాటిని దంచి బట్టల సబ్బు సైజులోకి మార్చి బట్టలకు తలకు పెట్టేవాళ్ళం. సబ్బులు కుంకుడు కాయలతోనే తయారవుతాయేమో అని అనుకునేవాళ్ళం. తలకు రేగడి మట్టిని షాంపులాగా రుద్దుకునే వాళ్ళం. చిన్నప్పుడు సబ్బులు వాడి ఎరగం పసుపు, నూకలు, పెసల్లు కలిపి విసిరిన నలుగు పిండితో పెయ్యి (మెయి) రుద్దేవాళ్ళు. వారానికొకసారి తల్లులు నువ్వుల నూనె పెయ్యంతా పట్టించి తలస్నానం చేయించేవాళ్ళు. చాకలివాళ్ళు నువ్వుకట్రకాల్చిన బూడిద, సోడా, సున్నంతో బట్టలు ఉడికించి ఉతికి తెచ్చేవాళ్ళు. నెత్తికి ఎపుడూ నూనె రాయడం వల్ల పక్కబొంతలు ముక్కిన వాసనొచ్చేవి. మా తమ్ముడు గోపాల్ నన్ను పేరు పెట్టి పిలిచేవాడు. అన్నా అని పిలిచే వాడు కాదు. నాకు అన్నా అని పిలిపించుకోవాలని ఉండేది. ఎంత చెప్పినా ఇరుగు పొరుగు వాళు పిలిచినట్టు, అమ్మ పిలిచినట్టు పేరుతో పిలిచేవాడు. అమ్మ బీడీలు ఇవ్వడం కోసం కంపెనీకి వెళ్లినప్పుడు ఎవరు లేకుండా చూసి నన్ను అన్నా అని పిలుస్తావా, లేదా అని బాగా కొట్టాను. తమ్ముడు స్పృహ తప్పి పడిపోయాడు. భయం వేసింది. గబగబా నీళ్లు తెచ్చి మొఖం మీద చల్లాను. అమ్మ వచ్చే సరికి తమ్ముడు లేచి కూర్చోవాలని సపర్యలు చేశాను. అమ్మ వచ్చి నాకు నాలుగు అంటించింది. ఏమైతేనేమీ అప్పటి నుండి నన్ను అన్నా అని పిలవడం ప్రారంభించాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## సమ్మక్క- సారక్కకు నిలువెత్తు బంగారం చెల్లించుకున్న పిఎస్ఆర్



మంచిర్యాల బ్యూరో, పిబ్రవరి16, ప్రజాపాలన: తెలంగాణ కుంభమేళా..! మేడారం లో అతి పెద్ద ఎత్తున సమ్మక్క సారక్క గిరిజన జాతర అత్యంత వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ, ఏ.ఐ. సీ.సీ.సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వన దేవతలకు బుధవారం తన నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని తన నివాస గృహంలో మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన తన ఎత్తు (75కిలోల బెల్లం) బంగారం గా మొక్కులు చెల్లించి పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన అథిదులు, మహిళలు ప్రసాదంగా బెల్లం స్వీకరించారు. వచ్చే ఎన్నికల్లో పిఎస్ఆర్ గెలుపొందాలని , ఇక్కడి ప్రజల కు ఆయన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్గురు సంత్ రవిదాస్ జయంతి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 16ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సిమోర్చా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్ ఆద్వర్యం లో సద్గురు సంత్ రవి దాస్ గారి జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆనంతరం కార్మికులకు పండ్ల పంపిన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన బిజెపి వనపర్తి ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ రవిదాస్ 13 వ శతాబ్ది కి చెందిన ఆధ్యాత్మిక గురువు కులనిర్మూలన గురించి పాటు పడ్డ గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ళ నర్సింహ గౌడ్ ,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూళ్ళ వసంత్ పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ మాధు శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి,బీసీ మోర్చా అధ్యక్షుడు మోహన్ గౌడ్ మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు అధికారులు ఖర్చులు భరించాలి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ కు గురై తీవ్ర గాయాలై ఓమ్ని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు మెతరి అనిత కు పాలకవర్గమే పూర్తి స్థాయిలో ఖర్చులు భరించాలని, అంతే కాకుండా కార్మికులకు భద్రతతో పాటు మున్సిపల్ అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ రోజు తుర్కయంజాల్ మున్సిపల్ కార్మికులు తమ విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం మరియు ఆయా వార్డ్ కార్యాలయాల్లో ధర్నాలు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి.కిషన్ మరియు స్థానిక కౌన్సిలర్లు ఇతర రాజకీయ, సామాజిక నాయకులు స్థానిక యువకులు, ప్రజలు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.

## బెల్లంపల్లిలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు





బెల్లంపల్లి, ఫిబ్రవరి 16, ప్రజాపాలన ప్రతినిధి: అస్సాం ముఖ్యమంత్రి బిశ్వ శర్మ రాహుల్ గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినం దుకు నిరసనగా తెలంగాణ పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బెల్లంపల్లి పట్టణంలో మాజీ మంత్రి గడ్డం వినోద్ ఆదేశాల మేరకు టిపిసిసి కార్యదర్శి సూరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున బుధవారం నాడు నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా శాంతిభద్ర తల దృష్ట్యా స్థానిక వన్టౌన్ పోలీసులు సి ఐ ముస్కో రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలోమత్తమారి సూరిబాబు , మాజీ ఎమ్మెల్యే అమ్ రాజుల శ్రీదేవి, ముచ్చర్ల మల్లయ్య, గేల్లీ జయరాంయాదవ్, సిలివేరీ సత్యనారా యణ,మేకల శ్రీనివాస్, రామగిరి శ్రీను, జంజిరాల రాజమ్, బర్రె మదునయ్య, లెంకల శ్రీనివాస్, తాళ్ల కృష్ణమోహన్, సోదే వినేష్, పోచంపల్లి హరీష్,ఆడెపు మహేష్ ,రాజా బ్రహ్మం,కుమ్మరి శంకర్, దేవసాని ఆనంద్, మెరుగు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన తెరాస కార్యకర్తలు



బెల్లంపల్లి, ఫిబ్రవరి 16 , ప్రజా పాలన ప్రతినిధి: కేసీఆర్ జన్మదినం ను పురస్కరించుకుని బుధవారం బెల్లంపల్లి పట్టణం లోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి సహాయంతో ఏర్పాటుచేసశారు. ఈ రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనతతో ఎంతోమంది ప్రజలు అవస్థలు పడుతున్నారని, అన్ని దానాల కంటే రక్తదానం ముఖ్యమని భావించి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.రక్తదాన శిబిరానికి హాజరై రక్తాన్ని దానం చేసిన దాతలకు, శిబిరానికి దాతలను తీసుకువచ్చిన నియోజకవర్గంలోని తెరాస ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లకు, సిబ్బందికి, సింగరేణి యాజమాన్యానికి, ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రక్తదానం చేసిన దాతలకు రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించే సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో పాటు ఎంపిపీ గోమాస శ్రీనివాస్ , వైస్ ఎంపిపీ రాణి-సురేశ్ , మండల ఎంపిటీసీలు, సర్పంచ్ లు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్వేత,, వైస్ చైర్మన్ సుదర్శన్, పట్టణంలోని 31 వార్డు ల కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస, టీబీజీకేఎస్ నాయకులు, శాంతి ఖని, కాసిపేట, గనుల కార్మికులు, ఫిట్ కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు .

## కెసిఆర్ జన్మదినం సందర్బంగా రక్తదానం చేసిన తెరాస నాయకులు



మధిర ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఏడవ వార్డు లో రక్త దాన శిబిరం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్బంగా మున్సిపల్ శాఖా మాత్యులు కే టి ఆర్ పిలుపు మేరకు, మధిర నియోజకవర్గంలో మధిర నియోజకవర్గ ఇంచార్జి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపు మేరకు మధిర నియోజకవర్గంలో యువజన సంఘం ఆధ్వర్యంలో మధిర లో తలసేమియా బాధితుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తెరాస ఉద్యమకారులు, తెరాస పట్టణ కా.ని. కార్యదర్శి మేడికొండ. కిరణ్ ఈ శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు, వీరితోపాటు 7వార్డు యూత్ అధ్యక్షులు పల్లపాటి సుధీర్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కొండబాల చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మధిర ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మరి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో ఈరోజు మహాదేవపురం గ్రామానికి చెందిన కోటేశ్వరావు కి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,ఎంపీపీ మెందేం లలిత 16 వేల రూపాయలు విలువచేసే చెక్కును బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచే ప్రభుత్వం అని తెలంగాణ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు అదే కాకుండా దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని సంక్షేమ ఫలాలు ఆయా రాష్ట్రాల్లో అందిస్తున్నాయని ఆమె తెలిపారు అన్ని వర్గాల ప్రజలను రైతులు ఆదుకుంటూ అభివృద్ధి బాటలో ప్రభుత్వం ఉందని ఆమె తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఎండీ ఖాదర్, మేందెం వెంకన్న పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై హెూం కంపోస్ట్ సిటిజన్ బడ్డీ యాప్ గురించి మెప్మా ఆర్పీ లకు అవగాహన సదస్సు



మధిర ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో భాగంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మరియు కమిషనర్ రమాదేవి ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీ లకు తడి-పొడి చెత్త విభజనపై మరియు హానికర వ్యర్థాలు విభజన హెూమ్ కంపోస్టింగ్ మరియు సిటిజన్ బడ్డీ యాప్ ఎలా ఉపయోగించాలో అని అవగాహన కల్పించారు, అదేవిధముగా పట్టణంలోని అన్నీ సంఘాల సభ్యులకు కూడా అవగాహన తెలపాలని కమీషనర్ , చైర్ పర్సన్ ఆర్పీ లకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్ గారు, చైర్ పర్సన్ గారు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సైదా నాయక్ మరియు మెప్మా ఆర్పీ లు పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామంలో పాఠశాల యందు బీసీ సర్టిఫికెట్ లు ఉపాధ్యాయులకు అందజేత



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :కలెక్టర్ ఆదేశాలమేరకు. మధిర మండల చిలుకూరు గ్రామంలో వారం నాడు స్థానిక పాఠశాలలో ఎంఆర్ఓ సహకారంతో. బీసీ విద్యార్థులకు. క్యాస్ట్ సర్టిఫికెట్ జారీ చేయడం జరిగింది అనంతరం. చిలుకూరు గ్రామంలో పాఠశాలకు వెళ్లి. పాఠశాల ఉపాధ్యాయులు బీసీ సర్టిఫికెట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్. శ్రీనివాసరావు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం. ఇ శంకర్ రావు .. పి ఎస్ హెచ్ . ఇ రాధాకృష్ణ ఉపాధ్యాయులు. ఎం శ్రీనివాస్ రావు బీసీ విద్యార్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్ లో అందజేసినారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



మంచిర్యాల బ్యూరో, పిబ్రవరి16, ప్రజాపాలన: మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా వాసవి క్లబ్ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచాల రఘువీర్ - వీరమని దంపతులకు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మంచిర్యాల తాసిల్దార్ రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, కోశాధికారి మల్యాల శ్రీనివాస్, క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, జిల్లా వి కె ఎస్ పి ఇంచార్జ్ అప్పాల శ్రీధర్, రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్, జోన్ చైర్మన్ కాచం సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త సురేందర్, సభ్యులు పడకంటి శ్రీనివాస్, యెర్రం వెంకటేష్, చెందురి ప్రభాకర్, కొత్త కృష్ణ, నలుమాసు రమేష్, చకినారపు రమేష్, గంప నాగేందర్, గంగిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

## కొడిమ్యాల సాయిబాబా ఆలయంలో పల్లకి సేవ అన్నదానం



కొడిమ్యాల , ఫిబ్రవరి 16( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని పూజలు, సత్యనారాయణ వ్రతం, పల్లకి సేవ నిర్వహించి అనంతరం 500 మందికి అన్నదానం నిర్వహించారు. వడ్లకొండ దేవరాజం, కళావతి కూతురు- అల్లుడు వాసం రవికాంత్, నీరజ అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం జనార్ధన్, ప్రచార కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, సభ్యులు ఎల్లం పరమేష్ ,చిట్యాలపెల్లి కళ్యాణ్, పూజారి నాగరాజు శ్రీనివాస్, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పడుచు పాటకి పరుగులు నేర్పిన బప్పీలహరి!



బప్పీలహరి .. సినీ సంగీత సామ్రాజ్యంలో ఒక సంచలనం. పాటకి ఉత్సాహమనే ఊపిరి పోసిన స్వరాల రారాజు. పాటకి పడుచుదనం తెచ్చిన గాయకుడు కూడా. బప్పీలహరి పాటకి ఊపును .. ఉత్సాహాన్ని .. ఉత్తేజాన్ని ఇచ్చిన పేరు. భాష ఏదైనా పదాలను పరిగెత్తిస్తూ పాటకు హుషారుదనాన్ని తెచ్చిన పేరు. బాలీవుడ్ నుంచి మారుమూల పల్లెలకు డిస్కోపాటను పరిచయం చేస్తూ మనసు మనసుకి మరింత యవ్వనాన్ని తీసుకొచ్చిన పేరు. ఆయన స్వరాలు .. వినోదాల విహారాలు .. ఆనందాల ఆహారాలు. అప్పటివరకూ ఒక మార్గంలో వెళుతున్న బాలీవుడ్ పాటను బహు దర్జాగా దారి మళ్లించినవారాయన. దక్షిణాదిన ఇళయరాజా రాజ్యమేలుతుండగా తనదైన ప్రత్యేకతను అద్భుతంగా ఆవిష్కరించిన వారాయన. బెంగాల్ రాష్ట్రంలోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో ఆయన జన్మించారు. తల్లీదండ్రులిద్దరూ సంగీతంలో ప్రవేశం ఉన్నవారే కావడంతో సహజంగానే ఆయనకి మ్యూజిక్ పై మక్కువ కలిగింది. వయసుతో పాటు సంగీతంపై ఆయనకి గల ఆసక్తి పెరుగుతూ పోయింది. ఇక అప్పటి నుంచి ఆయన పాటల పాయసాన్ని వడ్డించడం మొదలుపెట్టారు. బాలీవుడ్ లో బడా మ్యూజిక్ డైరెక్టర్ అనిపించుకోవడానికి ఆయన ఎక్కువ సమయం తీసుకోలేదు. తెలుగులో 'సింహాసనం' సినిమాతో సూపర్ స్టార్ కృష్ణ ఆయనను పరిచయం చేశారు. 'ఆకాశంలో ఒక తార' అంటూ ఆ సినిమాతో ఆయన సృష్టించిన సంచలనం అంతా ఇంతాకాదు. ఆ సినిమా విజయంలో ఆయన పాటలు ముఖ్యమైన పాత్రను పోషించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక బప్పీలహరిని తెలుగులో చిరంజీవి ఎక్కువగా ఎంకరేజ్ చేశారు. ఈ ఇద్దరి కాంబినేషన్లో ముందుగా వచ్చిన సినిమా 'స్టేట్ రౌడీ'. ఈ సినిమాలో 'రాధా రాధా మదిలోన మన్మథ బాధ' అంటూ ఆయన తన బాణీలతో చిరంజీవి వేగాన్ని అందుకోవడానికి ప్రయత్నించారు. ఇక 'గ్యాంగ్ లీడర్' సినిమాలో ఒక వైపున చిరంజీవి విశ్వరూపం కనిపిస్తే .. మరో వైపున బప్పీలహరి చేసిన స్వరాల విన్యాసం వినిపిస్తుంది. ప్రతి పాట ఒక ఎనర్జీ డ్రింక్ లా ప్రేక్షకులపై పనిచేసింది. ముఖ్యంగా 'వానా వానా వెల్లువాయే' పాట తెలుగులో వచ్చిన బెస్ట్ వానపాటల్లో ఒకటిగా కనిపిస్తుంది. ఇక 'రౌడీ అల్లుడు' సినిమాను మ్యూజికల్ హిట్ గా నిలిపిన క్రెడిట్ కూడా బప్పీలహరి దక్కించుకున్నారు. 'చిలుకా క్షేమమా' అనే పాట ఇప్పటికీ జనం నాల్కులపై నాట్యం చేయడానికి కారకులు బప్పీలహరినే. ఆ పాటలో బీట్ వెంట ఇప్పటికీ అనేక మనసులు అలుపులేకుండా పరుగెడుతూనే ఉన్నాయి. ఇక ఫాస్టు బీట్లు మాత్రమే కాదు. శృంగార రసంతో కూడిన మెలోడీ పాటలను ట్యూన్ చేయడంలోనూ తనకి తిరుగులేదని ఆయన నిరూపించుకున్నారు. అందుకు ఉదాహరణగా ఈ సినిమాలోని 'కోరి కోరి కాలుతోంది ఈడు ఎందుకో' అనే పాట వినిపిస్తుంది. ఇక చిరంజీవి 'బిగ్ బాస్' సినిమాలోను 'మావా మావా' .. 'ఉరుమొచ్చేసిందోయ్' వంటి పాటలు .. మాస్ ఆడియన్స్ పల్స్ ఆయనకి బాగా తెలుసును అనడానికి నిదర్శనాలు. ఇలా తెలుగు పాటను కొత్తదారిలో .. కొత్త తీరులో పరుగులు తీయించిన బప్పీలహరి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గత రాత్రి కన్నుమూశారు. ఆయన మరణవార్త వినగానే హుషారైన పాట డీలాపడిపోయింది. వివిధ భాషలకి చెందిన సినీ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు. ఆయనతో తనకి గల అనుబంధాన్ని గురించి చిరంజీవి గుర్తుచేసుకున్నారు. అలాంటి సంగీతదర్శకుడిని కోల్పోవడం సినీ సంగీత ప్రపంచానికే తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటున్నానంటూ ట్వీట్ చేశారు.

# లీక్ రాయుళ్లకు శంకర్ - దిల్ రాజు వార్నింగ్


Sri Venkateswara Creations
@SVC_official
We request everyone to cooperate with the team and report any piracy links to report@blockxtech.com
#RC15 #SVC50
The shoot of #RC15 #SVC50 is happening in open areas with crowd as per the requirements of the film. We request everyone to maintain restraint and avoid posting shooting pictures and videos taken illegally. Our anti piracy team will be taking action against ids posting the unauthorised content.


స్టార్ హీరో సినిమాలకు ఈ మధ్య లీకుల భయం పట్టుకుంది. ఇన్ డోర్ అవుట్ డోర్ .. ఇలా ఎక్కడా షూటింగ్ చేస్తున్నా దానికి సంబంధించిన ఫొటోలు వీడియోలు క్షణాల్లో బయటికి వచ్చేస్తున్నాయి. టీమ్కి లొకేషన్ లో మొబైల్ ఫోన్ లు వాడొద్దని స్ట్రిక్ట్ గా నిబంధనలు పెడుతున్నా లీకుల్ని మాత్రం ఆపలేకపోతున్నారు. ఆర్ ఆర్ ఆర్ మూవీకి కూడా లీకులు తలనొప్పిగా మారిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ పులి ఫైట్ కి సంబంధించిన ఫొటోలు రామ్ చరణ్ బ్రిటీష్ అధికారి డ్రెస్ లో వున్న ఫొటోలు నెట్టింట లీక్ కావడం రాజమౌళిని ఇబ్బందికి గురిచేశాయి. ఇక పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన వకీల్ సాబ్ మూవీకి సంబంధించిన ఆన్ లొకేషన్ స్టిల్స్ కూడా బయటికి లీక్ కావడంతో లీక్ అయిన స్టిల్ వైరల్ కావడంతో అదే స్టిల్ని టైటిల్ కి వాడేసుకున్నారు. ఇక ఇటీవల సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట చిత్రంలోని కళావతి లిరికల్ వీడియో మొత్తం రిలీజ్ డేట్ కి ముందే లీక్ కావడం చిత్ర బృందాన్ని షాక్ కు గురిచేసింది. ఇలా వరుస లీకులు ఇబ్బందికరంగా మారడంతో టాలీవుడ్ నిర్మాతలు లీకు రాయుళ్ల పట్ల సీరియస్ గా వ్యవహరించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా శంకర్ – దిల్ రాజు లీకు రాయుళ్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ది గ్రేట్ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్ లో ఓ భారీ పాన్ ఇండియా మూవీని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం రాజమండ్రి పరిసరాల్లో జరుగుతోంది. ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలని బహిరంగ ప్రదేశాల్లో జనసంద్రం అధికంగా వుండే ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా లీకులు అధికంగా వుండే అవకాశం వుందని గ్రహించిన శంకర్ – దిల్ రాజు లీకు రాయుళ్లకు ఈ సందర్భంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్ట్ ని షేర్ చేశారు. చిత్రీకరణ సినిమా అవసరాలకు అనుగుణంగా బహిరంగప్రదేశాల్లో జనసందోహంతో జరుగుతోంది. ప్రతీ ఒక్కరూ సంయమనం పాటించాలని చట్టవిరుద్ధంగా తీసిన షూటింగ్ చిత్రాలు వీడియోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేయకుండా వుండాలని మేము అభ్యర్థిస్తున్నాము. అనధికారిక కంటెంట్ ను పోస్ట్ చేసే ఐడీలపై మా యాంటీ పైరసీ టీమ్ చర్య తీసుకుంటుంది అంటూ రిక్వెస్ట్ చేస్తూనే స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో లీకు రాయుళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. శంకర్ సినిమా అంటే సెట్ లో చాలా నిబంధనలు వుంటుంటాయి. ఆయన సినిమాకు సంబంధించిన ఏ ఒక్క ఫొటో అయినా బయటకి వచ్చేది కాదు. అలాంటి శంకర్ కు కూడా 2.0 విషయంలో లీకుల బెడద ఎదురైంది. అయితే ఆ అనుభవాలని దృష్టిలో పెట్టుకుని రామ్ చరణ్ చిత్రానికి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యాంటీ పైరసీ టీమ్ భయంతో అయినా లీకు రాయుళ్లు సైలెంట్ అవుతారేమో చూడాలి. పొలిటికల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ మూవీలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఓ పాత్రలో పొలిటికల్ లీడర్ గానూ.. మరో పాత్రలో పవర్ ఫుల్ ప్రభుత్వ ఉద్యోగిగా కనిపించబోతున్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# భీమ్లా నాయక్ నుండి రిలీజ్ కానున్న ప్రమోషనల్ సాంగ్

గత రాత్రి, పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటి లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భీమ్లా నాయక్ చిత్రం ను ఫిబ్రవరి 25 న థియేటర్లలోకి రానున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఇప్పుడు, భీమ్లా నాయక్ మేకర్స్ త్వరలో ప్రమోషనల్ సాంగ్ను ఆవిష్కరించబోతున్నారని వినికిడి. ఈ పాటలో పవన్ కళ్యాణ్ మరియు రానా ఇద్దరూ కనిపించనున్నారు. ప్రమోషనల్ వీడియోలో తమన్ మార్క్ ఎనర్జిటిక్ కంపోజిషన్ ఉంటుంది. మరియు ఇది సినిమా చుట్టూ ఉన్న హైప్ని పెంచడానికి ఉద్దేశించబడింది. ఫిబ్రవరి 25, 2022 న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్కి సిద్ధమవుతున్నందున, రాబోయే కొద్ది రోజుల్లో భీమ్లా నాయక్ టీమ్ మరిన్ని ప్రచార సామగ్రిని విడుదల చేయనుంది.




# కన్నడ బాహుబలితో తలపడనున్న జెర్సీ..!






కరోనా పాండెమిక్ నేపథ్యంలో సినిమాల విడుదలలో గందరగోళం ఏర్పడింది. రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేస్తున్నప్పటికీ ఎప్పుడు ఏ సినిమా థియేటర్లలోకి వస్తుందో చెప్పలేని పరిస్థితి ఉంది. అందుకే మేకర్స్ డేట్ లాక్ చేయడం.. మళ్ళీ రీషెడ్యూల్ చేసుకోవడం కామన్ అయిపోయింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన బాలీవుడ్ 'జెర్సీ' సినిమా విడుదల తేదీని మంగళవారం ప్రకటించారు. బాలీవుడ్ స్టార్స్ షాహిద్ కపూర్ – మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "జెర్సీ". ఇది తెలుగులో నాని హీరోగా గౌతమ్ రూపొందించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'జెర్సీ' కి అధికారిక హిందీ రీమేక్. అల్లు ఎంటర్టైన్మెంట్స్ – దిల్ రాజు ప్రొడక్షన్ – సితార ఎంటర్టైన్మెంట్స్ – బ్రాట్ ప్రొడక్షన్స్ సంస్థలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మించాయి. సమ్మర్ కానుకగా 2022 ఏప్రిల్ 14న ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఏప్రిల్ 14న విడుదల కావాల్సిన అమీర్ ఖాన్ – నాగచైతన్య 'లాల్ సింగ్ చద్దా' సినిమా వాయిదా పడటంతో.. అదే తేదీకి 'జెర్సీ' చిత్రాన్ని తీసుకురావాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. కాకపోతే ఆరోజే కన్నడ బాహుబలిగా పిలవబడే 'కేజీయఫ్: చాప్టర్ 2' విడుదల కానుంది. యష్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కేజీఎఫ్' మూవీ బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించింది. దీంతో ఇప్పుడు దానికి కొనసాగింపుగా రాబోతున్న పార్ట్–2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'కేజీయఫ్ 2' సినిమా ఉండటంతో చాలా వరకు ఫిలిం మేకర్స్ అందరూ ఏప్రిల్ 14ను వదిలేసి ఇతర తేదీలను బ్లాక్ చేసుకుంటూ వస్తున్నారు. కానీ ఇప్పుడు హిందీ 'జెర్సీ' చిత్రాన్ని బరిలో దింపుతున్నారు. కేజీయఫ్ అనేది పాన్ ఇండియా మూవీ కావడంతో మిగతా భాషలను పక్కన పెడితే బాలీవుడ్ మార్కెట్ లో గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు విజయ్ – పూజాహెగ్డే కలిసి నటించిన 'బీస్ట్' సినిమాని అదే రోజున హిందీలో కూడా రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. 'మాస్టర్' చిత్రం నార్త్ లో కూడా మంచి వసూళ్లు రాబట్టిన నేపథ్యంలో 'బీస్ట్' ని కూడా పోటీగా భావించాల్సి ఉంటుంది. కాకపోతే 'జెర్సీ' మిగతా రెండు సినిమాలకు భిన్నమైన జోనర్ కావడం.. ఆల్రెడీ హిట్టైన చిత్రానికి రీమేక్ అవడం అనేవి కలిసొచ్చే అంశాలు. అందులోనూ టాలీవుడ్ నిర్మాతలు నిర్మించిన మూవీ కావడంతో తెలుగులోనూ దీనిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ – సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. క్రికెటర్ గా చూడాలనుకున్న తన కొడుకు కోరికను తీర్చేందుకు ఓ తండ్రి ఏం చేశాడు? 36 ఏళ్ల వయసులో తిరిగి క్రికెట్ బ్యాట్ పడితే అతడికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అనే భావోద్వేగ కథాంశంతో 'జెర్సీ' సినిమా రూపొందింది. అల్లు అరవింద్ సమర్పణలో దిల్ రాజు – సూర్యదేవర నాగవంశీ – అమన్ గిల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీ వాసు సహ నిర్మాతగా వ్యవహరించారు. సచేత్–పరంపర ఈ చిత్రానికి సంగీతం సమకూర్చగా.. అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్ కంపోజ్ చేశారు. అనిల్ మెహతా సినిమాటోగ్రఫీ అందించగా.. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989